RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 2 ISSUE NO : 2 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | గురువారం, జూన్, 19, 2025 Thursday, June,19,2025 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /- |
|---|---|---|---|---|---|

## తెలంగాణ రైతుల ప్రయోజనాలకు ప్రభుత్వం కట్టుబడి ఉంది





- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్,18,తెలంగాణ దిశ:** ఏపీ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన గోదావరి–బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అఖిలపక్ష ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. "గోదా వరి–బనకచర్లపై అన్ని పార్టీలతో చర్చలు జరుపుతున్నాం. రాష్ట్ర రైతుల ప్రయోజనాలకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. గోదావరి–బనకచర్లపై ఏపీ ప్రభుత్వం కేంద్రానికి ఫీజిబులిటీ నివేదిక సమర్పించింది" అని వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన గోదావరి–బనకచర్ల లింక్ ప్రాజెక్టు పై తెలంగాణ రాష్ట్ర సర్కారు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ, ఈ ప్రాజెక్టును అడ్డుకునేందుకు చర్యలు చేపడుతోంది. ఈ సందర్భంగా నేడు హైదరాబాద్‌లోని సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ ప్రాజెక్టుపై ఒక పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి తెలంగాణలోని అన్ని పార్టీల ఎంపీలను ఆహ్వానించారు. ఈ పవర్‌పాయింట్ ప్రజంటేషన్లో బీజేపీ తరపున డీకే అరుణ, రఘునందన్ రావు, బీఆర్ఎస్ తరపున వద్దిరాజు రవిచంద్ర, ఎంఐఎం తరపున అసదుద్దీన్ ఒవైసీ హాజరయ్యారు.

## 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా


# తీర్చిదిద్దడమే లక్ష్యం..

### హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ సెంటర్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

### డిజిటల్ భద్రతే ఈ కేంద్రం ప్రధాన ఉద్దేశమని వెల్లడి

### నైపుణ్యాభివృద్ధికి రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామన్న సీఎం

### 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని వెల్లడి




**హైదరాబాద్, జూన్,18,తెలంగాణ దిశ:** హైటెక్ సిటీలో గూగుల్ సెక్యూరిటీ ఇంజినీరింగ్ సెంటర్ 2 ఎకరాల విస్తీర్ణంలో ఉండగా, దానికి సమీపంలోనే ఇందిరా మహిళా శక్తి సెంటర్ మూడున్నర ఎకరాల్లో ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.తెలంగాణ మహిళలు గూగుల్‌కు గట్టి పోటీ అనిఆయన సరదాగా వ్యాఖ్యానించారు. బుధవారం హైదరాబాద్‌లో గూగుల్ సంస్థ ఏర్పాటు చేసిన సేఫ్టీఇంజినీరింగ్ సెంటర్‌ను(జీఎస్ఈసీ) ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లా డుతూ, ప్రపంచం వేగంగా డిజిటల్ యుగం వైపు పయనిస్తోందనిఈ నేపథ్యంలో డిజిటల్ సమాచార భద్రత ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రజల డిజిటల్‌సమాచారం సురక్షితంగా ఉన్నప్పుడే వారు క్షేమంగా ఉన్నట్లు భావించాలని ఆయన అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను ప్రారంభించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. డిజిటల్ భద్రతను పెంపొందించడమే ఈ కేంద్రం యొక్క ప్రధానలక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. "గూగుల్ ఒక ఇన్నోవేటివ్ కంపెనీమా ప్రభుత్వం కూడాఇన్నోవేటివ్‌గానే పని చేస్తుంది. రాష్ట్రంలో యువత నైపుణ్యాలను పెంచేందుకు ప్రత్యేకంగా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం" అని ఆయన తెలిపారు.

తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు ఉత్తమ గమ్యస్థానంగా మారు తోందని, అందుకు తమ ప్రభుత్వం తీసుకుం టున్న చర్యలే కారణమని వివరించారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతి లక్ష్యాలను కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ప్రస్తావించారు. "2035నాటికి తెలంగాణను 1ట్రిలియన్ డా లర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలి యన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం"అని ఆయనపేర్కొన్నారు.'తెలంగాణ రైజింగ్' కార్యక్ర మంలో భాగంగా రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టామనివెల్లడించారు. "ఇక్క డి మహిళలు కేవలం లబ్ధిదారులుగా మిగిలిపోకుండా,ధనిక పెట్టుబడిదారులకు దీటైన పోటీదారులుగా ఎదుగుతున్నారు.

## పక్కా ప్రణాళికతోనే..

# గురుకులాల నిర్వహణ: భట్టి

### ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి అధికారులతో వివిధ పథకాలపై మంత్రులు భట్టి,పొన్నం సమీక్షా సమావేశం...



**ఖమ్మం,జూన్, 18,తెలంగాణ దిశ:** ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం పక్కాగా గురుకులాలను నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి అధికారులతో వివిధ పథకాలపై మంత్రి పొన్నం ప్రభాకర్, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ విపాటిల్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి సమీక్షించారు. గురుకులాల నిర్వహణ, స్టడీ సర్కిల్ పనితీరు, గ్రామీణా భివృద్ధి శాఖ, రవాణా శాఖ, విద్యుత్ శాఖ పని తీరు, చేపట్టిన అభివృద్ధి సంక్షేమ అభి వృద్ధి కార్యక్రమాల పురోగతిపై సంబం ధిత అధికారులు వివరించారు. ఈ సంద ర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మా ట్లాడుతూ గురుకులాల పాఠశాలల ప్రారం భం నాటికి పిల్లలకు అవసరమైన పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు పంపిణీ చేయాలని, దీనికి అవసరమైన నిధులు ముందుగానే విడుదల చేయడం జరిగిందని అన్నారు. సరైన వసతులు లేని గురుకులాల భవనా లను అవకాశం ఉన్నచోట ప్రత్యామ్నాయ భవనాలకు మార్చేందుకు చర్యలు తీసుకో వాలని అన్నారు. ప్రతి గురుకులంలోపూర్తి స్థాయిలో మెష్ జాలీలు ఏర్పాటుచే యాలని అన్నారు. హాస్టల్‌లో అవసరమైన మరమ్మత్తు పనులుపూర్తి చేయాలని అన్నారు. డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని అన్నారు.

# బనకచర్లకు అనుమతులు ఇచ్చిందే కేసీఆర్: అరవింద్



**హైదరాబాద్,జూన్ 18:** ఏపీ ప్రతిపాదిత గోదావరి–బనకచర్ల పై నిజామాబాద్ ఎంపీధర్మపురి అరవింద్ కీలక వ్యాఖ్యలు చేశారు. బనకచర్ల ప్రాజెక్టుకు కేసీఆర్ హయాంలోనే అనుమతులు లభించాయని, అప్పట్లో జగన్, కేసీఆర్ కలిసి తీసుకున్న నిర్ణయం ఇదని పేర్కొన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ఈ వ్యవహారాన్ని రాజకీయంగా వాడుకోవాలని చూస్తోందని ఆగ్ర హంవ్యక్తం చేశారు. నేడు సచివాలయంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ ప్రాజె క్టుపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇస్తోందని.. అసలు తెలంగాణకు ఎంత నీరుకావాలో ఆయనకే అవగాహన లేదని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం తెలంగాణ సెంటిమెంటును రెచ్చగొట్టడానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు ఈ వివాదాన్ని తెరపైకి తెస్తున్నారని ఆయన విమర్శించారు.

## ఇజ్రాయెల్‌లో తెలంగాణ వ్యక్తి మృతి..



**జగిత్యాల,జూన్,18,తెలంగాణ దిశ:** ఉపాధి కోసం సుదూర దేశం వెళ్లిన తెలంగాణ వాసి... ప్రస్తుతం ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా అకాల మరణం చెందాడు. జగిత్యాల జిల్లాకు చెందిన రవీందర్ అనే వ్యక్తి ఇజ్రాయెల్‌లో ప్రాణాలు కోల్పోయిన ఘటన ఆయన కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. బతుకుదెరువు కోసం రెండు సంవత్సరాల క్రితం రవీందర్ ఇజ్రాయెల్ వెళ్లాడు. పూర్తి వివరాల్లోకి వెళితే... ప్రస్తుతం ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్త తలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఇరు దేశాల మధ్య దాడులు, ప్రతిదాడులతో యుద్ధ వాతావరణం నెలకొంది.



## ఇరాన్ నుంచి..

# 110 మంది

### విద్యార్థులతో ఢిల్లీకి చేరుకోనున్న తొలి విమానం!

**న్యూఢిల్లీ,జూన్,18:** తీవ్రమవుతుండటంతో ఇరాన్ రాజధాని టెహ్రాన్‌ను విడిచిపెట్టి అర్మేనియా సరిహద్దుకు చేరుకున్న భారతీయ విద్యార్థులను స్వదేశానికి తీసుకువస్తున్నారు. 110 మంది భారతీయ విద్యార్థులతో కూడిన విమానం బుధవారం రాత్రి ఢిల్లీకి చేరుకోనుంది. ఇందులో 90 మంది కశ్మీర్‌కు చెందిన విద్యార్థులు ఉన్నారు.భద్రతా కారణాల దృష్ట్యా ఇరాన్‌లోని భారతీయులను తరలించేందుకు, కొందరిని ఇరాన్‌లోని సురక్షిత ప్రాంతాలకు పంపేందుకు అక్కడి భారత రాయబార కార్యాలయం ఏర్పాట్లు చేసింది. ఈ క్రమంలో అర్మేనియా చేరుకున్న భారతీయ విద్యార్థులను దోహాకు తరలించారని, అక్కడి నుంచి విమానంలో న్యూఢిల్లీకి తీసుకు వస్తున్నారని జమ్మూకశ్మీర్ స్టూడెంట్స్ అసోసియేషన్ తెలిపింది.

## సెటిల్‌మెంట్లకు అడ్డాగా

# పోలీసు స్టేషన్‌లు..

### - కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్

**రాజన్న సిరిసిల్ల,జూన్, 18,తెలంగాణ దిశ:** కాంగ్రెస్ హయాంలో సెటిల్‌మెంట్‌లకు అడ్డాగా పోలీస్ స్టేషన్లు మారాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తన భూమిని కాంగ్రెస్ నేత కబ్జా చేశాడని ఫిర్యాదు చేస్తే ఉల్టా తమ పార్టీ నేత కర్కబోయిన కుంటయ్యపైనే కేసు బనాయించి వేధించడంతో ఆయన ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు. సివిల్ మ్యాటర్‌లో పోలీసులు దూరి సెటిల్‌మెంట్లు, అరాచకాలు చేయడం సమాజానికి ఎంతమాత్రం మంచిది కాదన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం అంకుసాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఎంపీటీసీ కర్కబోయిన కుంటయ్య భౌతికకాయానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు. ఆ తరువాత మీడియాతో మాట్లాడిన కేటీఆర్, కాంగ్రెస్ నాయకులు ఏం చేప్తే అది చేయడాన్నేడ్యూటీగా భావించి పోలీసులు విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. కుంటయ్య చావుకు కారణమైన పోలీసులపై చర్యలు తీసుకునే వరకు న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఎవరిని వదిలిపెట్టమన్నారు.



తాము అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ నేతలు ఎవరూ కూడా ఇంత చిల్లర, లేకి పనులు చేయలేదన్నారు. మొన్న ఏసీబీ విచారణ జరుగుతున్నప్పుడు తన కోసం హైదరాబాద్ దాకా వచ్చి ధైర్యం చెప్పిన కుంటయ్య అదే రోజు రాత్రి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసి మనసు కకావికలమైందన్నారు కేటీఆర్. రాజకీయ నాయకులు అంటే అందరూ ఏదేదో ఊహిం చుకుంటారన్న కేటీఆర్, బయటికి గంభీరంగా కనపడ్డా లోపల దుఃఖాన్ని దాచు కొని ఓ వైపు ప్రజల కోసం పనిచేస్తూ మరోవై పు కుటుంబాన్ని కాపాడుకునే క్రమంలో తీవ్ర ఒత్తిడికి గురవుతారన్నారు.

## గుజరాత్‌లో వరద బీభత్సం..

# 22 మంది మృతి..!

**గాంధీనగర్,జూన్, 18:** గుజరాత్ రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు ప్రాంతాల్లో వరద బీభత్సం సృష్టించింది. ఎడతెరిపిలేని వర్షాల కారణంగా కాలువలు, నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కుండపోత వర్షాలు, వరదలతో రాష్ట్రవ్యాప్తంగా గత 48 గంటల్లోనే 22 మంది ప్రాణాలు కోల్పోయారని అధికారులు తెలిపారు. మంగళవారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురిసిన వర్షాలకు సంబంధించిన వివిధ సంఘటనలలో 18 మంది చనిపోయారు.



## గ్రామీణ ప్రాంత ప్రజలకు అలర్ట్..

### సీఎం ఆదేశాలతో మారిన టోల్ ఫ్రీ నంబర్..!



**హైదరాబాద్,జూన్ 18,తెలంగాణ దిశ:** రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లోని మిషన్ భగీరథ నీటి సరఫరాలో సమస్యల పరిష్కారం విషయంలో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఫిర్యాదుల స్వీకరణ కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా అందుబాటులోకి తీసుకువచ్చిన టోల్ ఫ్రీ నంబర్ లో మార్పులు చేసింది. మిషన్ భగీరథ విభాగం గ్రామీణ ప్రజల తాగునీటి సమస్య ఫిర్యాదులను నమోదు చేసుకోవడానికి ప్రస్తుతం ఉన్న 1800–599–4007 (11–అంకెల) టోల్ ఫ్రీ నంబర్ కు బదులుగా నాలుగు అంకెల 1916 (4–అంకెల) నంబర్ ను అందుబాటులోకి తీసుకువచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి సీతక్క ఆదేశాల మేరకు అధికారులు ఈ మార్పులు చేశారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## - ఎమ్మెల్యే సంజయ్ కుమార్

## - అట్టహాసంగా జగిత్యాల టీడబ్ల్యూజేఎఫ్ మహాసభ









**జగిత్యాల, జూన్ 18, (తెలంగాణ దిశ) :**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ విజ్ఞప్తి మేరకు జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానని జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు. జర్నలిస్టులలంతా ఐక్యంగా ఉండాలని, సమస్యల పరిష్కారానికి సమిష్టిగా ప్రయత్నం చేయాలని అన్నారు. బుధవారం జగిత్యాలలోని దేవి గార్డెన్ లో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జగిత్యాల జిల్లా తృతీయ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న మాట వాస్తవమేనని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరిస్తుందని అన్నారు. జర్నలిస్టులలో ఐక్యత లోపం ఉందని, ఐఎంఎ లా జర్నలిస్టుల అసోసియేషన్ గా ఏర్పడాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. జగిత్యాలలో జర్నలిస్టులకు తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని, సమస్యలను పరిష్కరిస్తానని ఆయన అన్నారు. జడ్ పి మాజీ ఛైర్మన్ దావా వసంత సురేష్, మున్సిపల్ తాజా మాజీ ఛైర్ పర్సన్ అలవాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు అండగా ఉండాలని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అంతకు ముందు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రారంభోపన్యాసం చేస్తూ రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితి ఏ మాత్రం బాగా లేదని, ఇటు యాజమాన్యాలు, అటు ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోవడం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జర్నలిస్టుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అయినా జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోవడం లేదని, తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించాలని మామిడి సోమయ్య కోరారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు నల్లాల జైపాల్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో మాజీ జెడ్పీటీసీ మహేష్, బిఆర్ఎస్ నాయకురాలు అనురాధ, సింగిల్ విండో ఛైర్మన్ మహిపాల్ రెడ్డి, అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి నక్క విజయ్ కుమార్, డిక్కీ జిల్లా కో-ఆర్డినేటర్ నల్లా శ్యామ్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, వల్లాల జగన్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ద్యావర సంజీవ రాజు, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు కుడితాడు బాపురావు తదితరులు పాల్గొన్నారు. అట్టహాసంగా జరిగిన ఈ మహాసభలో పలువురు సీనియర్ జర్నలిస్టులను శాలువా, మెమొంటోతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా ఫెడరేషన్ సభ్యులకు యూనియన్ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. అంతకు ముందు ఇటీవల మరణించిన పలువురు జర్నలిస్టులకు సంతాపం తెలియజేస్తూ మౌనం పాటించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా ద్యావర సంజీవ రాజు (సూర్య స్టాఫ్ రిపోర్టర్), కార్యదర్శిగా మేన్నేని రవీందర్రావు (మనం స్టాఫ్ రిపోర్టర్), కోశాధికారిగా ఎం. శ్రీనివాసరావు (నినాదం), ఉపాధ్యక్షులుగా రాగం రమేష్ (నేటి కీసరి స్టాఫ్ రిపోర్టర్), పిప్పరి శ్రీనివాస్ (9 న్యూస్ ), ఉత్తమ్ మహేష్ (సూర్య), కాసం శ్రీనివాస్ రెడ్డి (ప్రజా క్రాంతి), ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఆముద లింగారెడ్డి (పృద్వీ న్యూస్), సంయుక్త కార్యదర్శిలుగా బెజ్జారపు అన్వేష్ (ఆంధ్రప్రభ మెట్ పల్లి), దూడ జీవన్ (దిశ), ముత్తినేని శ్రీనివాస్ (ఆదాబ్ హైదరాబాద్), అనంతుల కాంతారావు (తెలంగాణ శక్తి), కార్యవర్గ సభ్యులుగా వేముల కృష్ణకుమార్ (అన్వేషణ), చింత గంగాధర్ (మెట్రో ఈవినింగ్), మాకు రాజలింగం (నేటి కేసరి), చింత రోజా (చట్టం), బోర గళ్ళ లావణ్య (ప్రజాపక్షం), ముల్క రాజేశం (నేటి వార్త), మహమ్మద్ కిజర్ (ఆంధ్రప్రభ కోరుట్ల), కొప్పుల శ్రీధర్(క్రైమ్ న్యూస్), భూమి వేణుమాధవ్ (ప్రజా సాక్షి), ఎండి ఆజం (ప్రజా తెలంగాణ), గొపడి నరేంద్ర రావు (ప్రజా సాక్షి), సిరిపురం శ్రీనివాస్ (పృద్వి న్యూస్), ఎర్రం చందన్ కుమార్ (స్టార్ నైన్ న్యూస్), అట్ల నగేష్ (ప్రజా జ్యోతి), గుగ్గిల సత్యనారాయణ (మెట్రో ఈవినింగ్), ఎస్. ప్రవీణ్ కుమార్ (నేటి ఉదయం), జాతీయ కౌన్సిల్ సభ్యుడుగా నల్లాల జైపాల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా బలిజ రాజారెడ్డి (కోరుట్ల), అన్నం కిషన్ రెడ్డి (జగిత్యాల), రేణికుంట శ్రీనివాస్ (జగిత్యాల) తదితరులు ఎన్నికయ్యారు.

# స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఒలంపిక్ వారోత్సవాలు ప్రారంభం

## - క్రీడాకారులలో క్రీడా స్ఫూర్తి నింపేందుకు 23 వరకు కార్యక్రమాలు





**హైదరాబాద్, జూన్ 18, (తెలంగాణ దిశ) :**యువ క్రీడాకారులలో ఒలింపిక్ స్ఫూర్తిని, సమాజంలో క్రీడా అవగాహనను పెంపొందించడానికి తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఒలంపిక్ వారోత్సవాలను ప్రారంభించారు. ఇందులో భాగంగా ఈనెల 23వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సంస్థ తెలిపింది. గతంలో ఒలంపిక్ వారోత్సవాలను కేవలం ఒక రోజు జూన్ 23న మాత్రమే నిర్వహిస్తుండగా తెలంగాణలో తొలి సారిగా 6 రోజుల ఒలింపిక్ దినోత్సవ వేడుకలు 2025ను నిర్వహిస్తున్నారు. యువ క్రీడాకారులలో క్రీడా స్ఫూర్తిని కలిగించడానికి స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ జంట నగరాల్లోని అన్ని స్టేడియాలు, 33 జిల్లాల ప్రధాన కార్యాలయాలలో వాకథాన్, రన్నింగ్, జుంబా, ప్రాంగణాలను శుభ్రపరచడం (ప్లాస్టిక్ ఫ్రీ జోన్ సౌకర్యాలు) వంటి వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. “శారీరక దృఢత్వంతో ముందుకు సాగుదాం” అనే నినాదాన్ని ప్రోత్సహించడానికి స్పోర్ట్స్ అథారిటీ సిబ్బంది, శిక్షణార్థులు, వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ నెల 23 వరకు అన్ని రాష్ట్ర, జిల్లా క్రీడా సంఘాల సమన్వయంతో “మెరుగైన ప్రపంచం కోసం కలిసి ముందుకు సాగండి, నేర్చుకోండి, కనుగొనండి” అనే థీమ్‌తో వివిధ కార్యక్రమాలను రూపొందించి నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా 18న శారీరక అక్షరాస్యతతో “లెట్స్ మూవ్”. వాకథాన్, రన్నింగ్, జుంబా, మొదలైనవి, ప్రాంగణాలను శుభ్రపరచడం (ప్లాస్టిక్ ఫ్రీ జోన్ సౌకర్యం) కార్యక్రమాలను నిర్వహిం చారు. 19న గురువారం ఆరోగ్యం, ఐక్యతను ప్రోత్సహించడానికి క్రీడలతో “లెట్స్ మూవ్” వారి సంబంధిత సౌకర్యాలు, స్టేడియంలలో అందుబాటులో ఉన్న క్రీడా విభాగాలలో ఇంట్రా - పోటీలను నిర్వహిస్తారు. 20వ తేదీన దివ్యాంగులు, మహిళల కోసం క్రీడలతో “లెట్స్ మూవ్ -వినోద క్రీడలు,21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ యోగాసనంతో “లెట్స్ మూవ్”, సంబంధిత సౌకర్యాలు, స్టేడియంలలో మొక్కలు నాటడంవంటి కార్యక్రమాలు చేపడతారు. అదే విధంగా 22వ తేదీన క్రీడలు, సంబంధిత సౌకర్యాలు, స్టేడియాలలో క్రీడాకారులకు అంతర్గత క్రీడా పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ నెల 23వ తేదీన అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర, జిల్లాలలో ఒలంపిక్ రన్ కార్యక్ర మాలను నిర్వహించనున్నారు.

గురువారం ఆరోగ్యం, ఐక్యతను పెంపొందించడానికి క్రీడలతో ముందుకు సాగుదాం” అనే ఉద్దేశ్యంతో జిల్లా, రాష్ట్ర క్రీడా సంఘంతో సమన్వయంతో శిక్షణ పొందినవారు, వివిధ పాఠశాలలు, కళాశాలలు, సంస్థల విద్యార్థులు పాల్గొనేలా స్పోర్ట్స్ అథారిటీ అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. మిగిలిన కార్యక్రమాలు పైన పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం ప్రతి రోజూ ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు జరుగుతాయని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఒక ప్రకటనలో తెలిపింది.



తెలంగాణ రాష్ట్ర గనులు, కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన గడ్డం వివేక్ వెంకట స్వామికి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం అదనపు ప్రధాన కార్యదర్శి నల్లమల్లి సామ్రాజ్య లక్ష్మి (రాధ) పుష్పగుచ్ఛం అందజేసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

(కుత్బుల్లాపూర్, తెలంగాణ దిశ)

## నేడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా పండ్ల పంపిణీ



**ఏఎస్ రావునగర్, జూన్ 18, (తెలంగాణ దిశ) :**ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు సందర్భంగా గురువారం విజయపురి కాలనీలోని శ్రీ లక్ష్మీనరసింహ వృద్ధాశ్రమంలో మల్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ నాయకుడు తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షుడు కేశెట్టి ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. ఉదయం 10 గంటలకు నిర్వహించతలపెట్టిన ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కృషి చేయాలి

## - ఉప్పల్ ఎమ్మెల్యే బిఎల్ఆర్ జర్నలిస్టుల సేవలు మరువలేనివి : -ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్

## - జర్నలిస్టులకు అండగా ఉంటా : రాగిడి లక్ష్మారెడ్డి






**ఉప్పల్, జూన్ 18, (తెలంగాణ దిశ) :** జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన జర్నలిస్టు మాదిరాజు సురేష్ సంస్మరణ సభ బుధవారం ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కేకేఆర్ గార్డెన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి సురేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సురేష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అదే విధంగా లక్ష్మారెడ్డి చేతుల మీదుగా బిఆర్ఎస్ ఉప్పల్ సీనియర్ నాయకులు మేకల మధుసూదన్ రెడ్డి జర్నలిస్ట్ సురేష్ కుటుంబానికి చెక్ రూపంలో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుగా సురేష్ చేసిన సేవలను కొనియాడారు. ఉప్పల్ ప్రాంతంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సురేష్ చేసిన సేవలను అభినందించారు.

ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జీ రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సురేష్ తో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు. ప్రతి ఒక్కరితో కలిసి మెలిసి ఉండే జర్నలిస్టు సురేష్ మృతిని జీర్ణించుకోలేక పోతున్నామని అన్నారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్ అభివృద్ధికి సురేష్ చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ స్వర్గీయ సురేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, జర్నలిస్టులు, సురేష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సమిష్టిగా కాలనీ అభివృద్ధికి కృషి

## - సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి కుషాయిగూడలో సూచిక బోర్డుల ప్రారంభోత్సవం






**కుషాయిగూడ, జూన్ 18, (తెలంగాణ దిశ) :** కుషాయిగూడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసినసూచిక బోర్డులను బుధవారం కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రోడ్ నెంబర్ 1 బోర్డును వెంకటేశ్వరస్వామి దేవస్థానం వీధి వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా కుషాయిగూడ సంక్షేమ సంఘం అధ్యక్షులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి పసగట్ల చక్రపాణి గౌడ్ లు మాట్లాడుతూ కుషాయిగూడ సంక్షేమ సంఘం ఏర్పాటు చేసుకున్న తర్వాత ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. ఇందులో భాగంగా కుషాయిగూడ లోని అన్ని విధులకు సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరో వస్తారు ఏదో చేస్తారు అని ఎదురు చూడకుండా సభ్యుల సహకారంతో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అన్ని కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు చల్లా వీరేషం, కొడకండ్ల యాదయ్య, చిత్తుల కిషోర్ గౌడ్, రాగుల వాసుదేవ ముదిరాజ్,చల్లా ప్రభాకర్, చల్లా వెంకటేష్,బలం అనిల్ బాబు, యావపురం రవి, లక్ష్మణ్ గౌడ్, చిదం బాలనర్సింహా వంశరాజ్, బ్రహ్మచారి, సారా అనిల్ ముదిరాజ్, నాలచెరువుల జనార్దన్, దయానంద్, రాంగిరివార్ నర్సింగ్ రావు, బ్యాటరీ గోపాల్, పబ్బా చంద్రశేఖర్, సారా శ్రీధర్ ముదిరాజ్, బుడంపల్లి వెంకటేష్ గౌడ్, కృత దినేష్, క్రాంతి, దుసరి శంకర్ గౌడ్, లావణం శ్రీనివాస్, దుసరి శ్రీకాంత్ గౌడ్, నేమురి లక్ష్మణ్ గౌడ్, సుదర్శన్, బాలకృష్ణ, సాకేత్ గౌడ్, రమేష్ చౌదరి, చల్లా లక్ష్మణ్, రాజేష్, బగారాం చాదరి, సోనుచాదరి, రాజు శర్మ,చల్ల నర్సింహా కేబుల్, నాల చెరువు శ్రీను, చల్లా సత్యనారాయణ, సన్నాయి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 28న జేఏసీ ఆధ్వర్యంలో హరిదాసు పల్లిలో ధర్నా




**దమ్మాయిగూడ, జూన్ 18, (తెలంగాణ దిశ)**జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ విషయంలో పాలకుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఈనెల 28వ తేదీన హరిదాసి హరిదాసు పల్లిలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జేఏసీప్రతినిధులు తెలిపారు. బుధవారం జేఏసీ కన్వీనర్ శంకర్ నారాయణకోకన్వీనర్లు ఏనుగు సంజీవరెడ్డి, సమిరెడ్డి, గివిని స్వర్ణ మేరీ తదితరులు సమావేశమయ్యారు. డంపింగ్ యార్డ్ విషయంలో జిహెచ్ఎంసి, ప్రభుత్వం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆర్డర్స్ ను పట్టించుకోవడం లేదన్నారు. అదే విధంగా డంపింగ్ యార్డు బాధితుల బాధలు (గాలి, నీటి కాలుష్యం)పట్టించుకోవడం లేదన్నారు. నేపథ్యంలో ఆగస్టు ఆరవ తేదీన కోర్టు వాయిదా ఉందన్నారు. కోర్టు వాయిదాకు ముందే జూన్ 28వ తేదీ శనివారం డంపింగ్ యార్డ్ సమీపంలోని హరిదాసి పల్లిలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించినట్లు వారు ప్రకటించారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ ధర్నా కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. నిరసన కార్యక్రమంతో జీవితాలు ఎలా నాశనం అవుతున్నాయో ప్రభుత్వానికి, జిహెచ్ఎంసి కి అర్థమయ్యేలా బుద్ధి చెప్పాలని వారు పిలుపు నిచ్చారు.

# శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామిఆలయ ప్రాంగణంలో హైమాస్ట్ లైట్ల మరమ్మత్తు

**కాప్రా, జూన్ 18, (తెలంగాణ దిశ) :**కాప్రా ఓల్డ్ విలేజ్ లోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయ ప్రాంగణంలో గత కొంత కాలంగా వెలగకుండా రిపేరులో ఉన్న హైమాస్ట్ లైట్లను శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం ధర్మకర్తల మండలి సభ్యులు బుధవారం మరమ్మతు చేయించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం ధర్మకర్తల మండలి సభ్యులు పడమటి మల్లారెడ్డి, పబ్బతి నరేందర్ గౌడ్, జి. సత్యనారాయణ, డివిజన్ కాంగ్రెస్ నాయకులు పి. సంతోష్ చారి, జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ ఇంచార్జ్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు జాగ్రత్త..., మీ అబ్బా జాగీర్ కాదు

**- జవహర్ నగర్ లో కూల్చిన పేదల ఇళ్లు పరిశీలన**

**- సోయి లేకుండ వ్యవహరిస్తున్న అధికారులు : ఎంపీ ఈటల రాజేందర్**








**జవహర్ నగర్, జూన్ 18, (తెలంగాణ దిశ)** :జవహర్ నగర్ లో రెవెన్యూ అధికారులు కూల్చివేసిన పేదల ఇళ్లనుబుధవారం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలాజీ నగర్, జవహర్ నగర్ 50 ఏళ్ల క్రితం పొట్ట చేత పట్టుకొని వచ్చిన వారికి ఆశ్రయం కల్పించాయన్నారు. కడు బీదరికంలో ఉన్నవారు అప్పుడు కట్టుకున్న ఇళ్లను ఇప్పుడు కూల గొడుతున్నారని అన్నారు. అరుంధతి నగర్ ఇల్లు కూల గొడుతున్నప్పుడు పిచ్చి వేషాలు వేయవద్దని చెప్పామన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ వచ్చిన తర్వాత పేదల ఇళ్లకు భద్రత లేదన్నారు. జీవితాలకు గ్యారెంటీ లేదన్నారు. ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. 24 ఏళ్ల నుండి ఉ ంటున్నారు. ఆమె పక్షవాతంతో బాధపడుతుందని, ఈమె ఇల్లు కూలగొట్టడానికి బుద్ధి జ్ఞానం ఉండాలన్నారు. ఉన్న సామానుమంతా ఇంట్లోనే పెట్టి కూలి కొట్టారని చెప్పారు. నేను కలెక్టర్ కు చాలా సార్లు చెప్పాను మీ అధికారులకు మీకు సమన్వయం లేదని, మీ వాళ్ళు సోయిలేకుండ వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. ఈమెకి పక్కన ఉన్నవాళ్ళు వంద, రెండొందలు ఇచ్చి బువ్వ పెడుతున్నారని, భూ కబ్జా దారుల మీద చర్యలు తీసుకునే దమ్ము అధికారులకు లేదన్నారు. కానీ 30, 40 గజాలలో ఇల్లు కట్టుకుంటున్న 30 ఏళ్లుగా ఉంటున్న వారి ఇల్లు కూలగొట్టడం మూర?త్వమన్నారు. బి కేర్ ఫుల్ ఉండండి. అబ్బ జాగీర్ అనుకోకండి. అంటూ హెచ్చరించారు.జవహర్ నగర్ బాలాజీ నగర్ ఆనాడు ఎక్స్ సర్వీస్ మెన్ ల భూమి మీద ప్రభుత్వానికి అధికారం కూడా లేదన్నారు. ప్రభుత్వం డబ్బులు ఇచ్చిన వారికి, భూ మాఫియా దారులకు అండగా ఉంటుందన్నారు. పేదలకు ఇల్లు కూల గొడుతున్నారని అన్నారు. నేను 25 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాను ల్యాండ్ మాఫియాను ఉ క్కు పాదంతో తొక్కి వేయాలని అన్నారు. ఏ నాయకుడైన చర్యలు తీసుకోవాలన్నారు. 30 గజాల్లో ఇల్లు కట్టుకునే వాళ్ళు పేదవాళ్ళా ? ధనికులా ? అని ప్రశ్నించారు. బుద్ధి ఉండాలి కదా. ఫామోజులు కట్టుకోవడం లేదు.. అమ్ము కోవడం లేదు రెక్కాడితే కానీ డొక్కాడనీ వాళ్ల మీదనా మీ ప్రతాపం అంటూ హెచ్చరించారు.

# సంపాదకీయం

## మాంద్యంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వేగం 2008 ఆర్థిక సంక్షోభం తర్వాత తగ్గిందన్నది నిస్సందేహం. అమెరికాలోని కొందరు మితవాద ఆర్థికవేత్తలు సైతం 'ఇది దీర్ఘకాలిక మాంద్యం' అంటున్నారు (ఆ పదానికి వారిచ్చే నిర్వచనం వింతగా ఉంటుంది). ఈ అంశాన్ని కొన్ని గణాంకాల ద్వారా వివరించడం ఈ వ్యాసం ఉద్దేశం. జిడిపి ని (స్థూల జాతీయోత్పత్తి) లెక్కించే విధా నాలు ఆ యా దేశాల్లో చాలా వరకూ విశ్వసనీయత కలిగినవి కావు. ఇక మొత్తం ప్రపంచానికి సంబంధించి ప్రత్యేకంగా చెప్పనవసరమే లేదు. భారత దేశంలో అధికారిక లెక్కలను అనేకమంది పరిశోధకులు ప్రశ్నిస్తున్నారు. అధికారులేమో 7 శాతం, ఆ పైబడి వృద్ధిరేటు ఉన్నట్టు చూపుతున్నారు. కాని ఈ పరిశోధకులు అది 4 శాతం నుండి 4.5 శాతానికి మించదని, ఈ పరిస్థితి గత కొన్ని సంవత్సరాలుగా ఇదే మాదిరిగా ఉంటోందని గట్టిగా చెప్తున్నారు. ప్రభుత్వ నియంత్రణలో ఆర్థిక వ్యవస్థ కొనసాగిన గత కాలంతో పోల్చి నయా ఉదారవాద విధానాల కాలంలో జిడిపి వృద్ధిరేటు గురించి చంకలు గుద్దుకోవడం అర్ధం లేనిది. గత కాలంతో పోల్చితే వృద్ధిరేటు పెరిగింది పెద్దగా లేదు. పైగా అసమానతలు బాగా పెరిగిపోతున్నాయి. పోషకాహార లభ్యత గురించి లభిస్తున్న గణాంకాలను బట్టి శ్రామిక ప్రజానీకపు స్థితిగతులు బాగా క్షీణించాయని స్పష్టంగా చెప్పవచ్చు. అంత నిలకడ లేని ఈ జిడిపి గణాంకాలను పక్కనపెట్టి ప్రపంచ జిడిపి సంగతేమిటో చూద్దాం. ఇందుకోసం నేను ప్రపంచబ్యాంక్ గణాంకాలను పరిగణనలోకి తీసుకుంటున్నాను. 2015 నాటి ధరలు ఆ యా దేశాల్లో ఎలా ఉన్నాయో, పరిశీలించి, వాటిని 2015 నాటి డాలర్‌తో ఆ యా దేశాల కరెన్సీ మారకపు రేటును లెక్కలోకి తీసుకుని ఆ ప్రాతిపదికన జిడిపి లెక్కలను అంచనా కట్టారు. 1961 నుంచీ గడిచిన కాలాన్ని కొన్ని ఉప కాలాలుగా విభజించి ఆ యా ఉప కాలాలలో వృద్ధి ఏ విధంగా ఉన్నదీ పరిశీలించడం కొంచెం చిక్కులతో కూడుకున్న విషయమే. ఒక దశాబ్ద కాలాన్ని ఒక ఉప కాలంగా విభ జిస్తే గనుక దానిలో ఒక సమస్య వస్తుంది. ఆ దశాబ్దపు మొదటి ఏడాది గనుక వృద్ధి రేటు బాగా తక్కువగా ఉంటే, దాంతో పోల్చినప్పుడు తక్కిన దశాబ్దకాలం యావత్తూ వృద్ధిరేటు చాలా ఎక్కువగా జరిగినట్టు లెక్క వస్తుంది. అందుచేత సరైన అంచనాలకు రావడానికి వీలుగా నేను 1961 నుంచీ గడిచిన కాలంలో బాగా ఎక్కువ వృద్ధిరేటు సాధించిన సంవత్సరాలను ఎంచుకున్నాను. ఆ విధంగా చూసినప్పుడు 1961, 1973, 1984, 1997, 2007, 2018 సంవత్సరాలలో అత్యధిక వృద్ధిరేటు జరిగినట్టు తేలింది. ఇప్పుడు వీటిలో ప్రతీ రెండింటి మధ్య కాలంలోని వృద్ధిరేటును పరిశీలించాను. ఆ రేట్లు ఈ విధంగా (పట్టిక) ఉన్నాయి.పట్టికలోని అంకెలను బట్టి మూడు నిర్ధారణలు చేయవచ్చు. మొదటిది: మొత్తంమీద చూసినప్పుడు ప్రభుత్వాల నియం త్రణలో దేశాల ఆర్థిక వ్యవస్థలు నడిచినప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు నయా ఉదారవాద కాలంలోని వృద్ధిరేటు కన్నా చాలా ఎక్కువగా ఉంది. "మార్కెట్టే సర్వ శక్తి సంపన్నం" అంటూ ఇప్పుడు జరుగుతున్న చర్చల్లో నయా ఉ దారవాద కాలంలోనే జిడిపి వృద్ధిరేటు బాగా ఎక్కువగా ఉందన్న అభిప్రాయం కలుగుతుంది. ఈ అభిప్రాయం పూర్తిగా తప్పు. వాస్తవానికి నయా ఉదారవాద కాలంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు గణనీయంగా మందగించింది.రెండవది: ప్రభుత్వ నియంత్రణలో ఆర్థిక వ్యవస్థలు నడిచిన కాలానికి, నయా ఉదారవాద విధానాలు అమలు కావడం మొదలైన నాటికి మధ్య కొంత వ్యవధి ఉంది. ఈ కాలంలో వృద్ధిరేటు 5.4 శాతం నుండి 2.9 శాతానికి పడిపోయింది. 1967 నుండి ద్రవ్యోల్బణం వేగవంతం అయి 1973-74 వరకూ కొనసాగింది. దానిని అదుపు చేయడానికి పెట్టుబడిదారీ వర్గం ప్రభుత్వ వ్యయాన్ని కుదిస్తూ, భారీ స్థాయిలో నిరుద్యోగాన్ని పెంచే వ్యూహాన్ని అనుసరించింది. ఈ వ్యూహం ఫలితంగా 1973 నుంచీ వృద్ధిరేటు మందగించింది. అప్పటి నుంచీ దేశాల ఆర్థిక వ్యవస్థల మీద ప్రభుత్వాల నియంత్రణ ఉండే విధానం నిలిచిపో యింది. ఇలా వృద్ధిరేటు మందగించిపోవడం నయా ఉదారవాద విధానాలను ప్రవే శపెట్టడానికి కావలసిన భూమికను కల్పించింది. అప్పటికే పెరుగుతూ అంతకంతకూ అంతర్జాతీయ స్వభావాన్ని సంతరిం చుకుంటున్న ద్రవ్య పెట్టుబడి అంతకు ముందునుంచే నయా ఉదారవాద విధానాలకు మళ్ళాల్సిందేనంటూ ఒత్తిడి పెంచుతోంది. సరిగ్గా ఆ సమయానికే పాత విధానాల పర్యవసానంగా ముందు ద్రవ్యోల్బణం, తర్వాత వృద్ధిరేటు మందగించడం జరిగాయి. మూడవది: పైన ఇచ్చిన అంకెలను చూస్తే అమెరికాలో హౌసింగ్ బుడగ పేలిపోయిన అనంతర కాలంలో వృద్ధిరేటు మందగమనం కొనసాగుతూనే వుంది. హౌసింగ్ బుడగ బద్దలైపోవడంతో పెట్టుబడిదారీ ప్రపంచం మొత్తంగా సంక్షోభం లో పడింది. అప్పుడు ఆర్థిక వ్యవస్థను నిలబెట్టడానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున జోక్యం చేసుకుంది (ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వాల జోక్యం ఉండరాదనే నయా ఉదారవాదం బండారం దీనితో బైటపడింది). కాని వాస్తవ ఆర్థిక వ్యవస్థకు దాని నుంచి ఎటువంటి ప్రేరణా లభించలేదు. వృద్ధిరేటును పెంచడానికి ప్రభుత్వాల వ్యయం పెరగడం గాని, హౌసింగ్ బుడగ వంటి మరేవైనా బుడగలు ఏర్పడి తాత్కాలికంగా వృద్ధిరేటు వేగాన్ని పెంచడానికి దోహదం చేయడం వంటివి కాని జరగలేదు. మనం 2018 సంవత్సరాన్ని ఆఖరి గరిష్ట వృద్ధి సంవత్స రంగా తీసుకున్నాం. ఆ తర్వాత చూస్తే వృద్ధిరేటు మరీ అన్యాయంగా పడిపోయింది. 2018 నుంచి 2022 మధ్య వృద్ధిరేటు సాలుకు 2.1 శాతం మాత్రమే ఉంది. ప్రపంచ జనాభా వృద్ధిరేటు సుమారు 1 శా తంగా ఉంది (మన దేశ జనాభా లెక్కలు 2021లో సేకరించి వుండా ల్సింది. కాని ఇంతవరకూ ఆ పని ప్రారంభం కానేలేదు.). దీనిని పరిగణనలోకి తీసుకుంటే ప్రపంచ తలసరి ఆదాయం ఒక శాతం చొప్పున మాత్రమే పెరుగుతున్నట్టు భావించాలి. ఐతే, ప్రపంచంలో ఆదాయాల మధ్య అసమానతలు బాగా పెరుగుతున్నాయి. దానిని బట్టి ప్రపంచ జనాభాలో అత్యధిక మెజారిటీ ఆదాయాలలో పెరుగుదల లేకుండా స్తంభించిపోవడం కాని తరిగిపోవడం కాని జరుగుతోంది. దీనిని వివరించడానికి దిగువ విషయాన్ని ఉదహరిస్తాను. ప్రపంచ ఆదాయం మొత్తంలో సగభాగం కన్నా ఎక్కువ జనాభాలోని అత్యంత సంపన్నులైన 10 శాతం ప్రజలు పొందుతున్నారు. వీరి ఆదాయాలు ఏటా కనీసం 2 శాతం చొప్పున పెరుగుతున్నాయనుకుంటే అప్పుడు తక్కిన 90 శాతం మంది ఆదాయాలూ ఏ పెరుగుదలా లేకుండా స్తంభించిపోయినట్టే కదా. అంటే నయా ఉదారవాదం చివరి దశలో పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రపంచ జనాభాలో అత్యధిక ప్రజానీకపు ఆదాయాలు పెరుగుదల లేకుండా స్తంభించిపోయేట్టు చేసిందని స్పష్టం అవుతోంది. ఇది పాత వలస పాలనా కాలాన్ని గుర్తుకు తెస్తోంది. అప్పుడు కూడా ప్రపంచంలోని అత్యధిక శాతం ప్రజల నిజ ఆదాయాలు పెరగకపోగా తరిగిపోయాయి. ఇలా వృద్ధిరేటు మందగించడం అనేది కొద్ది కాలంపాటు మాత్రమే ఉండే తాత్కాలిక సమస్య అని, త్వరలోనే దీనిని అధిగమిస్తామని అనుకోలేం. ఈ పరిస్థితి నయా ఉదారవాద విధానాల పర్యవసానమే. ఇప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో వృద్ధిరేటు పెరగాలంటే ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో డిమాండ్ పెరగాలి.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

**- జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి**





కుత్బుల్లాపూర్, జూన్ 18, (తెలంగాణ దిశ) :కృషి, పట్టుదల, క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి విద్యార్థులకు సూచించారు. జిల్లాలోని బాచుపల్లి, భౌరంపేట్ లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. భవిష్యత్తులో ఏమి చదువుతారని, ఏ గ్రూపు తీసుకుంటారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. స్కూల్ లో అన్ని సౌకర్యాలు ఉన్నాయా అని పదవ తరగతి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. స్కూల్ లో స్పోర్ట్స్ ఏర్పాటు చేయాలని, అదే విధంగా ఎగుడు దిగుడుగా ఉన్న గ్రౌండ్ ను లెవల్ చేయించాలని కోరారు. విద్యార్థులు అడిగిన సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని కలెక్టర్‌హామీ ఇచ్చారు. స్కూలుకు అవసరమైన సదుపాయాలతో నివేదిక తయారు చేసి పంపాలని స్కూల్ ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించారు. గతంలోనే అదనపు గదుల నిర్మాణం కోసం నివేదిక పంపామని హెచ్‌ఎం కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. మళ్లీ నోటు పెట్టాలని, అవసరమైన వసతులను కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



**మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 18, (తెలంగాణ దిశ)** : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ పోస్టర్ ను బుధవారం ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వైద్య,ఆరోగ్య అధికారి డాక్టర్ ఉమా గౌరి జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవితో కలిసి 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ పోస్టర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఉమా గౌరి మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాలలో నిర్వహించాలని కోరారు.

యోగా ప్రయోజనాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సంబంధిత వైద్య అధికారులు, సిబ్బందికి ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలోజిల్లా ఆయుష్ కార్యక్రమ పర్యవేక్షకులు డాక్టర్ శ్రీవల్లి, ఆయుర్వేద సీనియర్ వైద్య అధికారి డాక్టర్ జంగయ్య, ఆయుర్వేద వైద్య అధికారి డాక్టర్ శ్రీదేవి ఆయుర్వేద ఫార్మసిస్ట్ భిక్షపతి, డేటా ఎంట్రీ ఆపరేటర్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# సర్వేయర్లు శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి

**- భూ భారతిలో సర్వేయర్ల పాత్ర ఎంతో కీలకం**

**- అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**







**మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 18, (తెలంగాణ దిశ)** :భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో సర్వేయర్లు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. బుధవారం శామీర్ పేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో లైసెన్స్ సర్వేయర్ల శిక్షణా తరగతులకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్స్ సర్వేయర్ల కు భూమి హద్దులు, రెవెన్యూ చట్టాలు, హక్కులు తదితర అంశాలపై అనుభవం కలిగిన నిపుణులచే శిక్షణా కార్యక్రమాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.

సైసెన్స్ సర్వేయర్లు భూ భారతి చట్టాలపై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ శిక్షణ తరగతులు 45 రోజులు పాటు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సర్వేయర్లు శ్రద్దగా విని, శిక్షణను సద్వినియోగం పర్చుకోవాలని సూచించారు. ఈ శిక్షణ తరగతుల ద్వారా ప్రతి ఒక్కరు నైపుణ్యాన్ని పెంపొందించుకొని భూ భారతి చట్టం అమలులో మీ సేవలను అందించాలన్నారు.

భూ భారతి చట్టం అమలులో మీ సేవల ద్వారా ప్రజల, రైతుల సమ స్యలను తొలగించడంలో అంకితభావంతో పని చేయాలన్నారు. మీరు చేసే పనులతో ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ యాదగిరి రెడ్డి, డిఐఓ బలరాం, సైసెన్స్ సర్వయర్లు తదితరులు పాల్గొన్నారు.

# కళ్ల సంరక్షణ ఇలా..



శరీరాన్ని సంరక్షించుకున్నట్లుగా కళ్ల పట్ల శ్రద్ధ చూపాలి. లేకుంటే డ్రై అయ్యి కంటి చూపు తగ్గే ప్రమాదం ఉంది. బయటికి వెళ్లేట ప్పుడు సన్ గ్లాసెస్ తప్పనిసరిగా పెట్టుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.కంటి చుట్టూ సున్నితమైన పొరలు ఉంటాయి. వాటిని రక్షణగా ఉండేలా పెద్ద సన్‌గ్లాసెస్ వాడాలి. అప్పుడే కళ్లకు హానికరమైన యూవీ కిరణాలు తగలకుండా ఉ ంటాయి. లేకుంటే కళ్లు పొడిబారడం, కళ్లు మంటలు, కళ్లల్లో నుంచి నీరు కారడం వంటివి జరుగుతాయి.వేసవిలో కంటి ఆరోగ్యం కోసం జావలు, కొబ్బరి నీళ్లు, మంచినీళ్లు, పుచ్చకాయ, ఖర్బూజ వంటివి ఎక్కువగా తీసుకోవాలి.కొన్నిసార్లు, హైడ్రేటెడ్‌గా ఉన్నా కళ్లు పొడిబారిపోతాయి. ఇలాంటి సమయంలో వైద్యున్ని సంప్రదించి కంటి చుక్కలు వాడితే మంచిది. కీరదోస లేదా బంగాళదుంపలను చక్రాల్లా కట్‌చేసి కళ్లపై తరుచూ అరగంటపాటు పెట్టుకోవాలి.

# మొరాయిస్తున్న మన మిత్ర..!?

**విజయవాడ,తెలంగాణ దిశ:** బటన్ నొక్కితే పౌర సేవలు అందిస్తానని యువగళం పాదయాత్రలో ప్రజలకు హామీ ఇచ్చానని దానిని నెరవేర్చేందుకు వాట్సాప్‌లోనే పౌర సేవల్ని అందించేందుకు మెటాతో వాట్సాప్ సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్టు ఏపీ ఐటీ మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. టెక్నాలజీ ఇంటిగ్రేషన్ కోసం మెటాతో పలు మార్లు చర్చలు జరిపామని, అక్టోబర్ 23, 24న ఒప్పందం చేసుకు నిడిసెంబర్ నెలకల్లా సేవల్ని అందించాలని లక్ష్యంగాపెట్టుకు న్నా, నెల రోజులు ఆలస్యంగా వాట్సాప్ సేవల్ని ప్రారంభిస్తున్నట్టు లోకేష్ చెప్పారు. మొదటి విడతలో 161 సేవలు, రెండో విడతలో 360ర కాల సేవల్నివాట్సాప్‌లోనే అందిస్తామని చెప్పారు. సర్టిఫికెట్ల మీద క్యూఆర్ కోడ్‌లతో జారీ చేస్తామని, వాటిని స్కాన్ చేస్తే వాటి వివరా లు ఏపీ ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ప్రత్యక్షం అవుతాయని, నకిలీ పత్రా లను సృష్టించే అవకాశం ఉండదని లోకేష్ వివరించారు. రెవిన్యూ, మునిసిపల్, ఎండోమెంట్ సేవల్ని వాట్సాప్‌లో అందిస్తామ న్నారు. టీటీడీ మినహా అన్ని దేవాలయాల సేవల్ని వాట్సాప్‌లో అందిస్తామ న్నారు.ఆర్టీసీ సేవలు కావాలంటే ఏఐ బోట్ సేవలు కూడా అందు బాటులోకి తీసుకు వస్తామన్నారు. పాదయాత్రలో ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు ఎదురయ్యే చెడు అనుభవాలను దృష్టిలో ఉ ంచుకుని ,ప్రజలకు సౌకర్యవంతంగా ప్రభుత్వ సేవలను అందుకు నేలా వాట్సాప్ సాయంతో సర్టిఫికెట్లను అందించే ప్రక్రియకు శ్రీకా రం చుట్టినట్టు లోకేష్ చెప్పారు.తొలివిడతలో 161 రకాల సేవల్ని వాట్సాప్ ద్వారా అందించేందుకు ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. భవిష్యత్తులో అన్ని రకాల ప్రభుత్వ సేవల్ని వాట్సాప్‌లోనే అందించేందుకు ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. మనమిత్ర పేజీని ప్రారంభించిన వెంటనే పెద్ద ఎత్తున ప్రజల నుంచి స్పందన లభించింది. ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా నేరుగా వాట్సాప్ లోనే అన్ని రకాల సేవల్ని పొందవచ్చని ప్రకటించారు. గతవారం మనమిత్రను ప్రారంభించక ముందు కొంత స్పందించినా ఆ తర్వాత అదిమొరాయించింది. పెద్ద ఎత్తున ప్రజలు రకరకాల సేవల కోసం ప్రయత్నించడంతో రద్దీ పెరిగినట్టు చెప్పారు. ఆ తర్వాత నాలుగైదు రోజులు గడిచినా పరిస్థితిలో మార్పు లేదు. వాట్సాప్ ద్వారా పౌరసేవల్ని రాష్ట్ర ప్రభుత్వం గత వారం లాంఛన ంగా ప్రారంభించింది. దీనికోసం 9552300009 నంబరు సేవ్ చేసు కుని వాట్సాప్‌లో ఆ నంబరులో కావాల్సిన సేవలు పొందవ చ్చు. ఊతిఅని మెసేజ్ చేయగానే సేవల జాబితా ప్రత్యక్షం అవుతు ంది. తొలివిడతలో 161రకాలసేవల్ని వాట్సాప్ మనమిత్ర ద్వారా నేరుగాప్రజలకు అందిస్తారు. ఇందులో దేవాలయ సేవల బుకింగ్, ప్రజాఫిర్యాదుల స్థితిని తెలుసుకోవడం, ఏపీఎస్‌ఆర్టీసీ టిక్కెట్ల బుకింగ్, విద్యుత్ బిల్లుల చెల్లింపు, సిఎంఆర్ఎఫ్ సేవలు, రెవిన్యూ, హెల్త్, పోలీస్ శాఖల సేవలు ఉంటాయి. రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల్లోలబించే సేవల్ని వాట్సాప్‌లోనే బుక్ చేసుకోవచ్చు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ పోర్టల్ ద్వారా చేసిన ఫిర్యాదుల స్థితిని మనమిత్ర వాట్సాప్ పేజీలో తెలుసుకోవచ్చు. ఏపీఎస్‌ఆర్టీసీ టిక్కెట్ల బుకింగ్, రద్దు సేవల్ని పొందవచ్చు.ఏపీలోని మూడు టెలికం డిస్కమ్‌లకు సంబంధించిన విద్యుత్ బిల్లులలను చెల్లించవచ్చు. ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తుల స్థితిని తెలుసుకోవచ్చు. సిడిఎంఏ సేవల్ని మనమిత్రలో పొందవచ్చు. రెవిన్యూ శాఖ ద్వారా అందించే పలు రకాలసేవల్ని వాట్సాప్‌లోనే పొందే అవకాశం ఉంటుంది వాట్సాప్‌కు ఫిర్యాదు కూడా చేయాల్సిన పని లేకుం డా సేవలు అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. వాట్సాప్ సేవల్ని ప్రారంభిం చిన తొలినాళ్లలో సాంకేతిక సమస్యలు ఎదురవు తాయని వాటిని అధిగమిస్తామని ప్రభుత్వం వివరించారు. మెటా పూర్తి ఉచితంగా ఏపీలో గవర్నెన్స్‌లో భాగస్వామ్యం వహి స్తోందని, ఇందుకోసం ప్రభుత్వ పర్యవేక్షణలో ఏపీలోనే సొంతంగా మెటా సర్వర్లను కూడా ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు.మనమిత్రను ప్రారంభించిన తొలినాళ్లలోనే మెటా సేవల్లో అంతరా యం కలగడంతో ప్రజల్లో అనాసక్తత నెలకొంది.

# రూపాయికి ఏమైంది..?

ముంబై: అమెరికన్ డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి చారిత్రాత్మక క్షీణతను చవి చూసింది, మొదటిసారిగా రూ. 87 స్థాయికి పైగా పతనమైంది. కరెన్సీ మార్కెట్ ప్రారంభంలో, డాలర్‌తో రూపాయి 42 పైసల పతనంతో 87.06 వద్ద ప్రారంభమైంది. ట్రేడింగ్ ప్రారంభమైన 10 నిమిషాల్లోనే ఆ నష్టం 55 పైసలకు చేరింది. ఈ భారీ పతనం కారణంగా, యూఎస్ డాలర్‌తో భారత రూపాయి మారకం విలువ రూ. 87.16 కు పడిపోయింది. రూపాయి పతనానికి కారణం డాలర్ ఇండెక్స్ బలపడడం. ఇది, డాలర్‌తో ట్రేడ్ చేసే కరెన్సీలపై ప్రభావం చూపించింది. అమెరికా విధించిన సుంకాలు డాలర్ ఆకర్షణను పెంచాయి, ఫలితంగా దీనికి వ్యతిరేకంగా పని చేసే అన్ని కరెన్సీలలో క్షీణత కనిపించింది. ముఖ్యంగా,

వర్ధమాన దేశాలకు అమెరికా నుంచి వస్తున్న సంకేతాలు, భారత కరెన్సీ రూపా యిని బలహీనపరిచేలా పని చేస్తున్నాయి. కరెన్సీ మార్కెట్ ప్రారంభ ట్రేడింగ్‌లో కనిపించిన బలహీనత జూ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువను 87.16 కనిష్ట స్థాయి వద్దకు పడిదోసింది. ఈ పతనం ఇంకా కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయి. రూపాయి పతనం వల్ల భారతీయ ఎగుమతి కంపెనీలు, ముఖ్యంగా ఐటీ కంపెనీలపై సాను కూల ప్రభావం పడుతోంది, విప్రో షేర్లు లాభపడుతున్నట్లు కనిపిస్తోంది. ఐటీ కంపెనీలకు డాలర్లలో ఆదాయం వస్తుంది కాబట్టి, డాలర్ బలం ప్రభావంతో మన దేశంలోని ఐటీ కంపెనీల ఆదాయం రూపాయలలో చూస్తే పెరుగుతుంది.

## 27న ఈసీఐఎల్ నుంచి అనంతగిరి దర్శని పేరుతో ప్రత్యేక టూర్ ప్యాకేజీ..





**కుషాయిగూడ, జూన్ 18, (తెలంగాణ దిశ)** :టీజీఎస్ ఆర్టీసీ కుషాయిగూడ డిపో ఆధ్వర్యంలో ఈ నెల 27న అనంతగిరి – దర్శని పేరుతో ప్రత్యేక టూర్ ప్యాకేజీని అందజేస్తున్నట్లు డిపో మేనేజర్ మహేష్ కుమార్ తెలిపారు. ఈ టూర్ లో భాగంగా మెట్రో డీలక్స్ బస్సు ఉదయం ఐదు గంటలకు ఈసీఐఎల్ బస్ స్టేషన్ నుంచి బయలుదేరి ఎంజీబీఎస్ మీదుగా చిలుకూరు బాలాటెంపుల్, వికారా బాద్ బుగ్గ రామలింగేశ్వర ఆలయం, అనంతగిరి కొండలు, పద్మనాభ స్వామి ఆలయం, కోటిపల్లి సందర్శన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ప్యాకేజీలో పెద్దలకు రూ. 600/-, పిల్లలకు రూ. 400/-లు గా నిర్ణయించినట్లు తెలిపారు. తెలంగాణ అత్యంత పేరుగాంచిన పర్యాటక కేంద్రం వికారాబాద్ అనంతగిరి కొండలు, ఈ ప్రాంతానికి తెలంగాణ ఊటీ అని పిలుస్తారని తెలిపారు. అత్యంత సుందరమైన ఎత్తైన కొండలు, జలపాతాలు ఉన్నాయన్నారు. ట్రెక్కింగ్ చేయుటకు అనుకూ లమైన ప్రాంతాలు, కోటిపల్లి ప్రాజెక్టుతో పాటు అనంత పద్మనాభ స్వామి ఆలయాన్ని దర్శించు కోవచ్చునన్నారు. ఈ ప్రాంతంలో సినిమా షూటింగ్ జరిగే ప్రాంతాలు, అతి ప్రాచీన 500 సంవత్సరాల వయసు గల వృక్షాలు పర్యాటకులకు కనువిందు చేస్తాయని అన్నారు. అంతే కాకుండా బుగ్గ రామలింగేశ్వర ఆలయం కూడా దర్శించుకోదగిన దేవాలయం అని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## యథేచ్ఛగా అక్రమ షెడ్‌తోపాటు
# కమర్షియల్ షట్టర్ల నిర్మాణాలు

- చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు..
- యూట్యూబర్ పేరుతో అక్రమ కమర్షియల్ షట్టర్లు నిర్మాణం
- ఇలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా నిర్మాణాలు జరుగుతున్నా పట్టించుకొని టౌన్ ప్లానింగ్ అధికారులు
- పేరుకు కార్ల షెడ్.. కార్లను ముందు పెట్టి వెనుక వైపు అక్రమ షెడ్ నిర్మాణం...





**నాగారం,జూన్ 18,(తెలంగాణ దిశ):** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని నాగారం, రాంపల్లి మార్గంలో ఆర్ఎల్ నగర్ ప్రధాన రహదారి పక్కన అక్రమంగా షెడ్ నిర్మాణం జరుగుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమార్కులు దర్జాగా రాత్రికి రాత్రే నిర్మాణం చేస్తుంటే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అంతు చిక్కడం లేదని స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ షెడ్ల నిర్మాణంతో మున్సిపల్ ఆలయానికి పెద్ద ఎత్తున గండిపడుతున్న మున్సిపల్ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారో తెలియడం లేదు. మున్సిపల్ పరిధిలో అక్రమ షెడ్లు పుట్టగొడుగుల వెలుస్తున్న పట్టించుకునే నాథుడే లేకపోవడంతో అక్రమ నిర్మాణదారులది "ఆడిందే ఆట పాడిందే పాట" అన్న తీరుగా తయారైంది. ఇలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా నిర్మిస్తున్న షెడ్ల నిర్మాణదారుల నుంచి టౌన్ ప్లానింగ్ కింది సాయి సిబ్బంది పెద్ద మొత్తంలో దండుకుంటున్నట్టు ఆరోపణలు వెలువడుతున్నాయి. ప్రధాన రోడ్డుపైనే బహుటంగా అక్రమ షెడ్డు నిర్మాణంతో పాటు కమర్షియల్ షెటర్లు నిర్మిస్తున్న.. పట్టించుకునే నాథుడే కరువయ్యాడని స్థానికులు విమర్శిస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారుల ఇరువైపులా జరుగుతున్న అక్రమ షెడ్ల నిర్మాణాలపై మీడియాలో అనేక కథనాలు వస్తున్నప్పటికీ అధికారుల్లో ఏమాత్రం చలనం కనిపించడం లేదంటున్నారు. ఈ విషయంలో ఇప్పటికే జిల్లా స్థాయిలో ప్రజావాణిలో ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి ఫలితం లేకుండా పోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకొని మున్సిపల్ ఉన్నతాధికారులు జోక్యం



చేసుకొని అక్రమ నిర్మాణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## బాలాజీ పూర్తయితేనే..తిరుమల బాధలు తీరేవి!

**తిరుపతి,తెలంగాణ దిశ :**తిరుమలను ధనార్జన కేంద్రంగా భావించి.. అందిన కాడికి దోచుకునేందుకు వైకాపా హయాంలో పాకులాడటం శ్రీవారి భక్తులకు నీటి కష్టాలు తెచ్చిపెట్టింది. భవిష్యత్తు అవసరాలకు ఉన్న అవకాశాలను విస్మరించడంతో తిరుమలలో నీటికి కటకట తప్పడం లేదు. తిరుమలలో జలాశయాల్లో 120-130 రోజులకు సరఫరా చేసే నీటి లభ్యత ఉండటంతో పొదుపుగా వాడుకోవాలని తితిదే అధికారులు ఇప్పటికే సూచించడం ప్రస్తుత పరిస్థితికి దర్పణం పడుతోంది. గాలేరు నగరి సుజల స్రవంతి (జీఎన్ఎస్ఎస్)లో భాగమైన బాలాజీ జలాశయ నిర్మాణాన్ని పూర్తిగా విస్మరించడం, జల్‌జీవన్‌మిషన్ కింద కేంద్ర నిధులు తెచ్చుకునే అవకాశాన్ని వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం ప్రస్తుత దుస్థితికి కారణం. తిరుమలలో ఏడాదిలో సరాసరి 950 నుంచి 1080 మి.మీ.ల వర్షపాతం నమోదవుతుంది. రెండేళ్లకోసారి నీటి కొరత ఏర్పడుతోంది. మూడు దశాబ్దాలుగా కల్యాణిడ్యాం మూడు సార్లు మాత్రమే పూర్తిస్థాయిలో నిండింది. రెండేళ్లపాటు వర్షాలు లేకుంటే తిరుమల నీటి ఎద్దడి తప్పని పరిస్థితి. బాలాజీ జలాశయం 3 టీఎంసీల నీటి సామర్థ్యం ఉంది. కొండల్లో కురిసే వర్షాలతోనే ఒక టీఎంసీ నీరు జలాశయానికి వస్తుంది. దీన్ని పూర్తి చేసేందుకు రూ.525 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. ఇందులో 2/3వ వంతు తిరుపతి కార్పొరేషన్, 1/3వ వంతు తితిదే భరించేందుకు ముందుకు వచ్చారు. ఇందులో సుమారు 0.33 టీఎంసీల నీరు తిరుమలకు వినియోగించుకునేలా ఒప్పందానికి వచ్చారు. 2020లో



నాటి కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ బాలాజీ జలాశయాన్ని పరిశీలించి జల్‌జీవన్ మిషన్ కింద పనులు చేపట్టేందుకు హామీ ఇచ్చారు. అప్పట్లో వైకాపా ప్రభుత్వం నిధులు తెచ్చేందుకు కనీసం ప్రయత్నించలేదు. కేంద్రం నుంచి ఆమోదముద్ర వేయించుకుని ఉంటే తిరుమలతోపాటు తిరుపతి తాగునీటి అవసరాలు తీరేవి. పనులు వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని జలవనరులశాఖ అధికారులను ఆదేశించాం. గోగర్భం, ఆకాశగంగ, పాపవినాశనం, పసుపుధార జలాశయాల్లో 222.83 ఎంసీఎఫ్‌టీ (6306 ఎంఎల్) నీటి నిల్వ సామర్థ్యం ఉంది. కల్యాణి డ్యాంలో 0.91 టీఎంసీల నీటిని మాత్రమే నిల్వ సామర్థ్యం ఉంది. 8 ఎంఎల్‌డీ నీరు తిరుమల అవసరాలకు వినియోగించు కుంటున్నారు.

## కర్షకుని చూపు.. పొగాకు వైపు..

వర్జీనియా పొగాకు కిలో ధర రూ.300పైగా దాటడం, వైట్‌బర్లీ కూడా కిలో రూ.140 నుంచి రూ.160 వరకు ధర పలకడంతో రైతులు బాగా లాభపడ్డారు. ప్రస్తుతం ధరలు ఆశాజనకంగా ఉండటంతో రైతులు పొగాకు సాగు వైపు మొగ్గుచూపుతున్నారు. సాధారణంగా పొగాకు సాగు చేయాలంటే ఎకరాకు గరిష్ఠంగా రూ.లక్ష వరకు ఖర్చవుతుంది. ఇందులో రూ.20 వేలు పొలం కౌలు, నారు రూ.9 వేలు, నీటితడులకు రూ.6 వేలు, కలుపు రాకుండా రూ.7వేలు, ఎరువులు/నీళ్ల మందులు కలిపి రూ.8వేలు, కోత కూలీ రూ.40 వేలు, పురికొసలు/కర్రలు రూ.10 వేల వరకు ఖర్చవుతుంది. అనుకున్న విధంగా పంట దిగుబడి వచ్చినట్లయితే కనిష్ఠంగా ఎకరాకు 13 క్వింటాళ్ల దిగుబడి ఖాయంగా వస్తుంది. సరాసరిన క్వింటా వైట్‌బర్లీ పొగాకు ధర రూ.15 వేలు పలుకుతున్న నేపథ్యంలో రైతుకు ఎకరాకు రూ.1.95 లక్షల వరకు ఆదాయం సమకూరుతుంది. రూ.లక్ష ఖర్చు పోను నికరంగా రూ.95 వేల వరకు ఆదాయం సమకూరుతుంది. అత్యధికంగా వైట్‌బర్లీ సాగు: జిల్లా పరిధిలోని వైట్‌బర్లీ పొగాకు పెద్దఎత్తున సాగు చేస్తున్నారు. జే.పంగులూరు మండలంలో గతేడాది 1300 ఎకరాల్లో వైట్‌బర్లీ సాగు చేశారు. ప్రస్తుతం ఈ సంఖ్య నాలుగు వేల ఎకరాలకు చేరింది. ఇంకొల్లు మండలంలోనూ ఇలాంటి పరిస్థితి నెలకొంది. అద్దంకి మండలం జార్లపాలెం, చెరువుకొమ్ముపాలెం, ఉత్తర అద్దంకిలో కలిపి గతేడాది రెండు వేల ఎకరాల్లో సాగు చేశారు. ఈ ఏడాది మూడు వేల ఎకరాలకు పెరగనుంది. జే.పంగులూరు, ఇంకొల్లు మండలాల్లో అత్యధికంగా మిరప, శనగ పంటలు సాగు చేసేవారు. ఆ పంటలపై నమ్మకం సన్నగిల్లిన రైతులు కనీస గ్యారెంటీ పంటగా ఉన్న వైట్‌బర్లీ వైపు మొగ్గు చూపుతున్నట్లు జే.పంగులూరు, అద్దంకి మండల వ్యవసాయాధికారులు డి.సుబ్బారెడ్డి, కె.వెంకటకృష్ణ పేర్కొన్నారు. జిల్లాలో పొగాకు సాగు విస్తీర్ణం ఈ ఏడాది భారీగా పెరిగింది. తక్కువ ఖర్చు



తోడు, మంచి ధర లభించడంతో పొగాకు సాగు వైపు రైతాంగం మొగ్గు చూపుతున్నారు. ఈ నేపథ్యంలో భూముల కౌలు, ఖర్చులు కూడా గణనీయంగా పెరిగాయి. జిల్లాలోని జే.పంగులూరు, ఇంకొల్లు, అద్దంకి, మార్టూరు, యద్దనపూడి, కొరిశపాడు, పర్చూరు, బల్లికురవ మండలాల్లో పొగాకు సాగుకు రైతులు సమాయత్తమవుతున్నారు. మండలంలో రెండు వేల చొప్పున రమారమి 16 వేల ఎకరాల్లో సాగు చేస్తున్నట్లు లెక్క తేలింది. గతేడాది సాగర్ నీరు రాకపోవడంతో వైట్‌బర్లీ పొగాకు సాగు చేశా. నారు కోసం ద్రోణాదుల, మురికిపూడి, అద్దంకి వెళ్లి తెచ్చుకున్నా. అయితే సొంతంగా నారుమడి ఎందుకు వేయకూడదనే ఉద్దేశంతో ఈ ఏడాది మూడి పెంచుతున్నా. డిమాండ్ బాగా ఉంది. గతేడాది 30 ఎకరాల్లో వైట్‌బర్లీ సాగు చేశా. సొంత పొలానికి తోడు కౌలుకు తీసుకుని పండించా. గతంలో శనగ, మిరప పంటలు సాగు చేసే వాళ్లం. అవి గిట్టుబాటు కావడం లేదు. రెండేళ్ల నుంచి వైట్‌బర్లీ సాగు చేస్తున్నా. కనీసం గ్యారెంటీగా ఉంటుంది.

## సంరక్షణ కేంద్రాలపై పర్యవేక్షణ కరవు



కాకినాడ: చేతులు కాలాక.. ఆకులు పట్టుకున్నట్లుగా తయారైంది అధికారుల తీరు. అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నంలో కలుషిత ఆహారం తిని ముగ్గురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయి, 35 మంది వరకు తీవ్ర అస్వస్థతకు గురైన ఘటనతో రెండు రోజులుగా బాలల సంరక్షణ కేంద్రాలు, వసతిగృహాలను తనిఖీ చేస్తున్నారు. వీరి పరిశీలనలో కొన్ని కేంద్రాలు దుర్భర స్థితిలో ఉన్నట్లు, అసౌకర్యాల నడుమ బాలలు అవస్థలెదుర్కొంటున్నట్లు వెల్లడవుతోంది. నగరంలో 12కి పైగా చిల్డ్రన్స్ హోమ్‌లు ఉన్నాయి. వీటిలో సగానికి పైగా అనుమతులు లేనట్లు గుర్తించారు. ఆర్థిక భారంతో పిల్లలను పెంచలేక కొందరు, తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన పిల్లలు, ఇంట్లో చెప్పకుండా ఇతర ప్రాంతాల నుంచి వచ్చేసినవారు.. ఇలా పలువురు చిన్నారులు నగరంలోని బాలల సంరక్షణ కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్నారు. అయితే స్వచ్ఛంద సంస్థల ముసుగులో కొందరు సొంతంగా వీటిని ఏర్పాటుచేసి దాతల సాయంతో నిర్వహిస్తున్నారు. పిల్లలను అడ్డుపెట్టుకుని కొందరు సొమ్ము చేసుకుంటున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అపరిశుభ్ర వాతావరణంలోనే ఉండాల్సిన దుస్థితి దాపరించింది. కలెక్టరేట్ సమీపంలోని ఓ చిల్డ్రన్ హోమ్‌లో 50 మంది చిన్నారులు ఉన్నట్లు గుర్తించారు. అందరూ బాలికలే. ఇందులో స్నానపుగదులు, మరుగుదొడ్లు అధ్వానం. దాట్లవారివీధిలో ఓ సొసైటీ పేరుతో నడుస్తున్న కేంద్రంలో బాలురు 11 మంది, బాలికలు ముగ్గురు ఉన్నారు. ఆహార పదార్థాలు ఫ్రిజ్‌లో నిల్వ ఉంచినట్లు గుర్తించారు. కూరగాయలు పాడై కుళ్లిపోయే దశలో ఉన్నాయి. బాలికలు, బాలురు ఒకే గదిలో నిద్రిస్తున్నట్లు గుర్తించారు. పాత బస్టాండుకు సమీపంలోని ఓ భవనంలో 15 సంవత్సరాలుగా చిల్డ్రన్ హోమ్ నిర్వహిస్తున్నారు.

## వైద్య కళాశాల నిర్మాణం సాగేనా?



**బాపట్ల,,తెలంగాణ దిశ:**బాపట్లకు వైద్య కళాశాల మంజూరు చేస్తూ 2020 మార్చిలో అప్పటి వైకాపా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పట్టణ శివారున జమ్ములపాలెం రోడ్డులో 60 ఎకరాల అసైన్డ్ భూములను వైద్య కళాశాలకు రెవెన్యూ అధికారులు సేకరించారు. 2021 మే 31న ఐదొందల పడకల ఆసుపత్రి, వైద్య కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 2023 డిసెంబరు నాటికే బోధనాసుపత్రి, వైద్య కళాశాల, విద్యార్థుల వసతిగృహాల నిర్మాణం పూర్తి చేయాల్సి ఉంది. 2024 జూన్ వరకు పునాది దశ దాటి ఫిల్లర్ల నిర్మాణం వరకు పనులు వచ్చాయి. దీంతో 2025-26లో ఎంబీబీఎస్ ప్రథమ సంవత్సరం తరగతులు ప్రారంభించాలన్న లక్ష్యం నీరుగారిపోయింది. ఈ నేపథ్యంలో బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ సచివాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి కృష్ణబాబును కలిసి వైద్య కళాశాల నిర్మాణ పనులు త్వరగా తిరిగి ప్రారంభించాలని కోరారు. జిల్లా కేంద్రంలో సరైన ఆసుపత్రి లేదని, వైద్య చికిత్స కోసం 60 కి.మీ. దూరంలోని గుంటూరు వెళ్లాల్సి వస్తోందని పరిస్థితిని వివరించారు. ఐదొందల పడకల బోధనాసుపత్రి వస్తే పది లక్షల మంది ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని తెలియజేశారు.గత వైకాపా ప్రభుత్వ నిర్వాకం కారణంగా బాపట్ల వైద్య కళాశాల, బోధనాసుపత్రి నిర్మాణ పనులు నత్తనడకన సాగాయి. శంకుస్థాపన చేసిన తర్వాత మూడేళ్లలో కేవలం పునాది దశ పనులు మాత్రమే చేశారు. నాబార్డు మంజూరు చేసిన రూ.252 కోట్ల రుణంలో గుత్తేదారుడికి కేవలం రూ.20 కోట్లు మాత్రమే బిల్లుల కింద చెల్లించారు. రూ.232 కోట్ల నిధులు దారి మళ్లించారు. బిల్లులు చెల్లించకపోవడంతో నెలన్నర క్రితం నిర్మాణ పనులను గుత్తేదారు సంస్థ నిలిపి వేసి యంత్రాలను ఇతర ప్రాంతాలకు తరలించింది. స్థానిక ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ చొరవ తీసుకుని వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి కృష్ణబాబును కలిసి వైద్య కళాశాల, బోధనాసుపత్రి భవనాల నిర్మాణ పనులు తిరిగి ప్రారంభించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.

## ఉపాధి అండ.. పల్లె ప్రగతే ఎజెండా..

అమరావతి: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల ప్రగతిపై ప్రత్యేక దృష్టి సారించింది. ఉపాధి హామీ పథకం నిధుల సద్వినియోగంతో మౌలిక వసతులు, ఉపాధి కల్పనకు ప్రణాళిక రూపొందించారు. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా అన్ని గ్రామ పంచాయతీల్లో ఒకేసారి గ్రామసభలు నిర్వహించనున్నారు. గ్రామాల అభివృద్ధికి ఎలాంటి పనులు అవసరమో గుర్తించి తీర్మానాలు చేయనున్నారు. పల్నాడు జిల్లాలో 75 శాతం పైగా ప్రజలు పల్లెల్లో నివాసముంటున్నారు. రోడ్లు, డ్రెయిన్లు, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ వంటి కనీస అవసరాలకు పంచాయతీల్లో నిధులు అందుబాటులో ఉండట్లేదు. కేంద్ర ప్రభుత్వం అందజేసిన ఆర్థిక సంఘం నిధుల్ని సైతం జగన్ ప్రభుత్వం పక్కదారి పట్టించింది. ఉపాధి హామీ నిధులు అంతే. ఇలాంటి పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం శ్రద్ధ చూపిస్తోంది. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచనలకు అనుగుణంగా పల్లెసీమల రూపురేఖలు మార్చేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులు చర్యలు తీసుకుం



టున్నారు. జిల్లాలోని 527 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించనున్నారు. ఉపాధి హామీ నిధులతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు సంబంధించి తీర్మానాలు చేయనున్నారు.

## పారిశుద్ధ్యం మెరుగుకు పక్కా ప్రణాళిక

**అమరావతి,తెలంగాణ దిశ:** ఒకవైపు వర్షాలు, మరోవైపు జ్వరాలు ఉండడంతో పారిశుద్ధ్యం మెరుగుకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. నూతన కమిషనర్ పులి శ్రీనివాసులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ యంత్రాంగానికి దిశానిర్దేశం చేస్తున్నారు. ఇంటింటి చెత్త సేకరణ నుంచి జిందాల్ ప్లాంటుకు తరలింపు వరకు ప్రతి దశలోనూ జాప్యం నివారిస్తున్నారు. నగరంలో చెత్తకుప్పలు వేసే ప్రాంతాలను గుర్తించి అక్కడ చెత్త వేయకుండా గ్రీన్‌నెట్ ఏర్పాటు చేస్తున్నారు. డంపర్ బిన్‌లను నిర్ణీత సమయంలో కచ్చితంగా తీసుకెళ్లేలా, మురుగునీటి కాలువల్లో ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చర్యలు చేపట్టారు. నగరంలో కార్మికులను డివిజన్ల విస్తీర్ణానికి అనుగుణంగా క్రమబద్ధీకరించారు. రోజూ మధ్యాహ్నం గ్యాంగ్‌వర్క్ చేసి డ్రెయిన్ల శుభ్రతపై దృష్టి సారించారు. చెత్త సేకరణకు ఉన్న ఈ-ఆటోలు అన్ని తిరిగేలా చూస్తున్నారు. పాడైన వాటి మరమ్మతులకు కసరత్తు మొదలైంది. వాహనాల షెడ్‌ను తనిఖీ చేశారు. రిజిస్టర్‌లో నమోదు చేసినట్లు అన్నీ క్షేత్రస్థాయిలో తిరుగుతున్నాయో లేదో నిఘా పెట్టారు. వైకాపా పాలనలో పారిశుద్ధ్యంపై దృష్టి సారించకపోవడంతో నగరంలో కొన్నాళ్లుగా వీధులు అధ్వానంగా మారాయి.

# ఎగిసిన భారత వాణిజ్య లోటు



న్యూఢిల్లీ: ప్రపంచ మార్కెట్లో భారత సరుకులకు డిమాండ్ తగ్గుతోంది. మరోవైపు దేశ దిగుమతులు మాత్రం అమాంతం పెరుగుతున్నాయి. దీంతో భారత వాణిజ్య లోటు ఎగిసి పడుతోంది. ప్రస్తుత ఏడాది ఏప్రిల్లో సరుకుల వాణిజ్య లోటు 19.1 బిలియన్ డాలర్లకు చేరిందని వాణిజ్య శాఖ సెక్రటరీ సునీల్ బర్త్వాల్ తెలిపారు. ఇంతక్రితం మార్చిలో 15.6 బిలియన్ డాలర్ల వాణిజ్యలోటు చోటుచేసుకుంది. కాగా.. గడిచిన ఏప్రిల్లో భారత ఎగుమతులు కేవలం 1.06 శాతం పెరిగి 34.99 బిలియన్లుగా నమోదయ్యాయి. గతేడాది ఇదే నెలలో 34.62 బిలియన్ల ఎగుమతులు జరిగాయి. ఇదే సమయంలో 49.06 బిలియన్లుగా ఉన్న దిగుమతులు మాత్రం.. 2024 ఏప్రిల్లో మాత్రం 10 శాతం ఎగిసి 54.09 బిలియన్లకు చేరాయని ప్రభుత్వ గణంకాలు వెల్లడించాయి. 'కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభ గణంకాలు బాగున్నాయి. ఏడాది మొత్తం ఇలాగే కొనసాగాలని ఆశిద్దాం.'

అని భర్త్వాల్ పేర్కొన్నారు. 2024 మార్చిలో ఎగుమతులు స్వల్పంగా తగ్గి 41.68 బిలియన్లుగా నమోదయ్యాయి.పసిడి దిగుమతులు రెట్టింపు.. పసిడి ధరలు ఎగిసిపడుతున్నప్పటికీ.. ఆ లోహం దిగుమతులు అమాంతం పెరిగాయి. గడిచిన నెలలో బంగారం దిగుమతులు రెట్టింపు అయ్యాయి. 2024 మార్చిలో 1.53 బిలియన్ డాలర్ల పసిడి దిగుమతులు నమోదు కాగా.. ఏప్రిల్లో 3.11 బిలియన్ డాలర్లకు ఎగిశాయి. మార్చిలో 17.23 బిలియన్లుగా ఉన్న చమురు దిగుమతులు.. ఏప్రిల్లో 16.46 బిలియన్లుగా నమోదయ్యాయి.

బంగారం దిగుమతులు పెరగడం పొరపాటేమీ కాదని.. సగటు ట్రెండ్తో సరిపోతుందని వాణిజ్య కార్యదర్శి బర్త్వాల్ పేర్కొన్నారు. భౌగోళిక రాజకీయ వైరుధ్యాల మధ్య అంతర్జాతీయంగా బంగారానికి డిమాండ్ పెరగడం సాధారణమేనని అన్నారు. ముఖ్యంగా అనిశ్చితులకు ప్రతిస్పందనగా ప్రపంచవ్యాప్తంగా అనేక సెంట్రల్ బ్యాంకులు తమ బంగారు నిల్వలను పెంచుకుంటున్నా యని తెలిపారు.

మార్చితో ముగిసిన ఏడాదిలో భారత విదేశీ మారకం నిల్వల్లో బంగారం వాటా 8.15 శాతానికి చేరింది. సెప్టెంబర్లో పసిడి వాటా 7.37శాతంగా ఉంది. కాగా..భారత సర్వీసు ఎగుమతులు 29.57 బిలియన్లుగా, దిగుమతులు 16.97 బిలియన్లుగా నమోదయ్యాయి. మార్చిలో సర్వీసు సెక్టార్ ఎగుమతులు 15.84 బిలియన్ డాలర్లుగా ఉండగా.. దిగుమతులు 15.84 బిలియన్లుగా చోటు చేసుకున్నాయి

## క్లీన్ ఎనర్జీలో పెట్టుబడులకు
# అపార అవకాశాలు

భారతదేశం 2030 నాటికి పునరుత్పాదక, గ్రీన్ హైడ్రోజన్, ఈవీ వంటి క్లీన్ ఎనర్జీ వాల్యూ చైన్లో 500 బిలియన్ల డాలర్ల విలువైన భారీ పెట్టుబడి అవకాశాలను అందిస్తుం దని కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇండోపసిఫిక్ ఎకనామిక్ ఫ్రేమ్వర్క్ ఫర్ ప్రాస్పెరిటీ (ఐపీఈఎఫ్) క్లీన్ ఎకానమీ ఇన్వెస్టర్ ఫోరమ్ రెండు రోజుల సమావేశం కోసం సింగపూర్ వచ్చిన కేంద్ర వాణిజ్య కార్యదర్శి సునీల్ బర్త్వాల్ ఈ విషయాన్ని తెలిపారు. ప్రపంచ పెట్టుబడిదారులను, కీలక లీడర్లను ఒకే తాటిపైకి తీసుకొచ్చిన ఏకైక వేదికగా ఫోరమ్? నిలిచిందని అన్నారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో స్థిరమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంలో ? కీలకపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. భారతదేశంలో సులభంగా వ్యాపారం చేయడం గురించి తీసుకొచ్చిన కీలక సంస్కరణల గురించి వివరించారు. ప్రారంభమైన సమావేశం, స్థిరమైన మౌలిక సదుపాయాలు, వాతావరణ సాంకేతికత పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులలో పెట్టుబడులను సమీకరించడానికి ఈ ప్రాంతంలోని పెట్టుబడిదారులు, క్లీన్ ఎకానమీ కంపెనీలు స్టార్టప్లను ఒకచోట చేర్చింది. 14 మంది సభ్యుల ఐపీఈఎఫ్ బ్లాక్ని యూఎస్, ఇండోపసిఫిక్ ప్రాంతంలోని ఇతర భాగస్వామ్య దేశాలు సంయుక్తంగా మే 23, 2022న టోక్యోలో ప్రారంభించాయి. ఆస్ట్రేలియా, బ్రూనై దారుస్సలాం, ఫిజీ, ఇండియా, ఇండోనేషియా, జపాన్, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, మలేషియా, న్యూజిలాండ్, ఫిలిప్పీన్స్, సింగపూర్, థాయిలాండ్, అమెరికా, వియత్నాం ఈ కూటమిలో సభ్యులుగా ఉన్నాయి.



రెండు రోజుల ఈవెంట్లో ఆర్థిక సంస్థలు,
అభివృద్ధి బ్యాంకులు, వెంచర్ క్యాపిటల్ ఫండ్లు, ప్రాజెక్ట్ యజమానులు, వ్యాపారవేత్తలు, ఐపీఈఎఫ్ భాగస్వాములు, ప్రభుత్వ ఏజెన్సీల నుంచి 300 మందికి పైగా పాల్గొన్నారు. ఫోరమ్ ఫలితంగా ఇండోపసిఫిక్లో స్థిరమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కోసం 23 బిలియన్ల డాలర్ల పెట్టుబడి అవకాశాలు లభించాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. భారతదేశం నుంచి జపాన్కు 200 కేటీపీ (సంవత్సరానికి కిలోటన్నులు) గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి, ఎగుమతి కోసం సెంబ్కార్ప్ గ్రీన్ హైడ్రోజన్ ఇండియా, క్యుషు ఎలక్ట్రిక్ సోజిట్జ్ మధ్య ఒప్పందంపై సంతకం కూడా ఈ కార్యక్రమంలో జరిగింది.

## శాంసంగ్ను దాటేసిన
# టాప్ లోకి దూసుకొచ్చిన వివో..



దేశీయంగా వరుసగా మూడో త్రైమాసికంలోనూ స్మార్ట్ ఫోన్లు.. అందునా 5జీ సామర్థ్యం గల స్మార్ట్ ఫోన్ల విక్రయాలు పెరిగాయి. 2024 తొలి త్రైమాసికంలో అత్యధిక ఫోన్లను విక్రయించిన బ్రాండ్గా చైనాకు చెందిన వివో నిలిచింది. ఇంతకుముందు టాప్లో కొనసాగిన శాంసంగ్ను దాటేసి వివో ముందుకు వచ్చిందని ఇంటర్నేషనల్ డేటా కార్పొరేషన్ (ఐడీసీ) వరల్డ్ వైడ్ క్వార్టర్లీ మొబైల్ ఫోన్ ట్రాకర్ నివేదిక వెల్లడించింది. మోటరోలా తీసుకొచ్చిన చౌక స్మార్ట్ ఫోన్.. మార్చి త్రైమాసికంలో స్మార్ట్ ఫోన్ల విక్రయాలు పెరగడానికి కారణమైంది. గ్లోబల్ టెక్ దిగ్గజం ఆపిల్ 'ఐ-ఫోన్' విక్రయాలు 19 శాతం పుంజుకుంటే, శాంసంగ్ కొత్త మోడల్ స్మార్ట్ ఫోన్లను మార్కెట్లోకి తెచ్చినా.. తనదైన ముద్ర వేయలేకపోయింది.

2024 మార్చి త్రైమాసికంలో భారత్లో స్మార్ట్ ఫోన్ల విక్రయాలు 11 శాతం పెరిగి 3.4 కోట్లకు చేరాయి. కొత్త స్మార్ట్ ఫోన్ల ఆవిష్కరణ, ప్రమోషనల్ ఆఫర్ల పెరుగుదల, మైక్రో ఫైనాన్సింగ్ స్కీంలతో మార్చి త్రైమాసికంలో స్మార్ట్ ఫోన్ల విక్రయాలు పుంజుకున్నాయి.ఆఫ్ లైన్, ఆన్ లైన్ చానల్స్లో విక్రయాలతో మార్చి త్రైమాసికంలో దేశీయ మార్కెట్లో వివో వాటా 16.2 శాతం, శాంసంగ్ 13.3 శాతం కలిగి ఉన్నాయి. గతేడాది మార్చి త్రైమాసికంలో 2.4 శాతం మార్కెట్ వాటా కలిగిన మోటరోలా ఈ ఏడాది 110 శాతం గ్రోత్తో 4.6 శాతానికి చేరుకున్నది. పోకో, వివోలతోపాటు లెనోవో సొంత బ్రాండ్ కలుపుకుంటే ఆన్ లైన్ చానెళ్లలో ఫోన్ విక్రయాల్లో మొత్తం 65 శాతం వాటా కలిగి ఉన్నాయి. సగటున భారత్ ఫోన్ల విక్రయాల్లో ఐ-ఫోన్15, ఐ-ఫోన్ 14 ఫోన్లు 56 శాతం వాటా కలిగి ఉన్నాయి.

# వడ్డీ రేట్లు యథాతథం: ఆర్బిఐ



అధిక వడ్డీ రేట్ల నుంచి ఉపశమనం కోరుకుంటున్న రుణ గ్రహీతలకు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బిఐ) మరోసారి నిరాశనే మిగిల్చింది. వరుసగా ఎనిమిదోసారి కూడా వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించాలని నిర్ణయించింది. గతంలో 2023 ఫిబ్రవరిలో చివరిసారి రెపో రేటును మార్చింది. మూడు రోజుల పాటు సాగిన ఆర్బిఐ మానిటరింగ్ పాలసీ కమిటీ (ఎంపిసి) భేటీ శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆర్బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ మీడియాతో మాట్లాడుతూ.. రెపో రేటు 6.5 శాతంగానే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. రెపో రేటును యథాతథంగా ఉంచేందుకు ఆరుగురు ఎంపిసి సభ్యుల్లో నలుగురు అనుకూలంగా ఓటు వేశారన్నారు. ఆర్బిఐ 2022 మే నుంచి 2023 ఫిబ్రవరి మధ్య వరుసగా వడ్డీ రేట్లను పెంచింది.

ఆరు సార్లలో 2.50 బేసిస్ పాయింట్లు లేదా 2.50 శాతం పెంచి 6.50 శాతానికి చేర్చింది. దీంతో వడ్డీ, వాయిదా చెల్లింపులు ఎక్కువై రుణాలు భారం అయ్యాయి. ఈ క్రమంలోనే అనేక మంది గృహ, వాహన, వ్యక్తిగత రుణ గ్రహీతలు ఇకనైనా వడ్డీ రేట్లలో తగ్గుదల ఉండొచ్చని ప్రతీసారి ఆశించిన వారికి భంగపాటే జరుగుతోంది.

# రోగనిరోధకతను
# పటిష్టపరిచే చిట్కాలు..




చలికాలం వస్తే దానితోపాటో అనేక వ్యాధులు కూడా వస్తాయి. జలుబు, ముక్కు కారడం నుంచి గ్యాస్-హార్ట్ బర్న్ వరక పలు వ్యాధులు వెంటాడుతాయి. చలికాలంలో శ్వాసకోశ సమస్యలు, న్యుమోనియా వంటి సమస్యలు కూడా పెరుగుతాయి. చలికాలం అయినప్పటికీ దోమల బెడద తక్కువేమీ కాదు. దోమల వల్ల మలేరియా, డెంగ్యూ వ్యాధులు దేశ వ్యాప్తంగా ఇంకా ప్రబలుతూనే ఉన్నాయి. మరోవైపు కోవిడ్ కూడా మళ్లీ విజృంభిస్తోంది. కోవిడ్ కేసులు పలు చోట్ల నమోదవుతూనే ఉన్నాయి. అందుకే చలికాలంలో జాగ్రత్తగా ఉండడం చాలా అవసరం. ఈ కాలంలో నీళ్లు పుష్కలంగా తాగాలి. పండ్లు, కూరగాయలు ఎక్కువగా తినాలి. అదే విధంగా ముఖానికి మాస్క్ కూడా ధరించాలి. మన చుట్టూ ఉన్న కొన్ని వాతావరణ పరిస్థితులు మన రోగనిరోధక శక్తిపై ప్రభావం చూపుతాయి. రోగనిరోధకతను పెంచడంలో వెల్లుల్లి ప్రభావవంతంగా పనిచేస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు వెల్లులి చాలా మంచిది. 150 నీటిలో 3-5 గ్రాముల వెల్లుల్లి పొడిని కలిపి ఒక నిమిషం పాటు మూత పెట్టకుండా మరగనివ్వాలి. తర్వాత గ్యాస్ ఆఫ్ చేసి 2 నిమిషాలు మూతపెట్టాలి. కొద్దిగా చల్లగా ఉన్నప్పుడు ఈ నీటిని కొద్దికొద్దిగా తాగాలి. ఇలా ప్రతి రోజూ తాగడవ వల్ల ఎలాంటి ఇన్ఫెక్షన్ సంబంధిత సమస్యలు రాకుండా కాపాడుతుంది. ఈ జలుబుతో వచ్చే ఇతర వ్యాధులతో ఇది పోరాడుతుంది. పాలతో ఎలాంటి సమస్య లేని వారు.. ఒక గ్లాసుడు పాలలో ఈ పొడిని ఒక స్పూన్ వేసి మరిగించాలి. పెద్ద మంట మీద ఒక నిమిషం మరగనివ్వాలి. ఆ తర్వాత స్టౌవ్ ఆఫ్ చేసి 2 నిమిషాలు మూత పెట్టి పక్కన పెట్టుకోవాలి. కాస్త చల్లారిన తర్వాత నెమ్మదిగా సిప్ చేయాలి. దీంతో శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే పాలకూర శరీరానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. దీనిలో ఫోలేట్ ఉంటుంది. ఇది శరీరంలో కొత్త కణాలు ఏర్పడటానికి సహాయపడుతుంది. దానితో పాటు ఫైబర్, ఐరన్, విటమిన్ సి శరీరాన్ని అన్ని వైపుల నుంచి ఆరోగ్యంగా ఉంచుతుంది. అందుకే ఈ చలికాలంలో పాలకూరను క్రమం తప్పకుండా తినడం మర్చిపోకూడదు. పుట్టగొడుగులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. తెల్ల రక్త కణాలను చురుకుగా ఉంచుతుంది. ఇందులో సెలీనియం అనే మిలనర్స్ ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ బి, రిబోఫ్లావిన్, నిసిన్ కూడా ఉంటాయి. కాబట్టి ఈ కాలంలో పుట్టగొడుగులు రెగ్యులర్ గా తినడం మర్చిపోకూడదు. అర చెంచా ఉసిరి పొడిని ఒక చెంచా తేనెతో కలిపి ఉదయం ఖాళీ కడుపుతో తినాలి. ఇది రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుంది. జీర్ణవ్యవస్థను కూడా మెరుగుపరుస్తుంది. చలికాలంలో ప్రతిరోజూ ఉదయం ఉసిరి రసం లేదా పొడిని తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. త్రిఫల చూర్ణాన్ని చూర్ణం చేసి గోరువెచ్చని నీటిలో కలుపుకుని తాగిపా మంచిది.


# బిజెపికి తలసరి ఆదాయం దెబ్బ!



ప్రపంచంలోనే భారత ఆర్థిక వ్యవస్థ దూసుకుపోతోందని.. అభివృద్ధిలో వెనక్కి తిరిగి చూసేది లేదని ప్రధాని నరేంద్ర మోడీ పదేపదే చేసిన ప్రకటనలు అల్పాదాయం కలిగిన ప్రాంతాల్లో ఆ పార్టీకి సెగ పెట్టాయి. తలసరి ఆదాయాలు తగ్గిన రాష్ట్రాల్లో బిజెపికి భారీగా ఓట్లు తగ్గాయి. 2024 సార్వత్రిక ఎన్నికలలో చాలా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో బిజెపి ఓట్ల శాతానికి గండి పడింది. 2019 లోక్‌సభ ఎన్నికల నుండి తలసరి ఆదాయంలో తక్కువ వృద్ధి రేటును కలిగి ఉన్న ప్రాంతాల్లో బిజెపికి నష్టం జరిగిందని ఆంగ్ల మీడియాలో రిపోర్టులు వచ్చాయి. భారత ఎన్నికల సంఘం డేటా, రాష్ట్రాల నుండి తలసరి నికర రాష్ట్ర దేశీయ ఉత్పత్తి (ఎన్ఎస్‌డిపి) డేటాతో పోల్చినప్పుడు పలు ఆశ్చర్యకర అంశాలు వెల్లడయ్యాయి. ఇటీవల ముగిసిన లోక్‌సభ ఎన్నికలలో బిజెపి పోటీ చేసిన చోట ఆ పార్టీకి తొమ్మిది శాతంఓట్లు తగ్గాయి. ముఖ్యంగా బిహార్, మహారాష్ట్ర, జార?ండ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరాఖండ్, గోవా, మణిపూర్, చండీఘడ్, కేరళ, సిక్కిం, అండమాన్ అండ్ నికోబర్ ఐలాండ్‌లో ఇది స్పష్టంగా కనబడింది. ప్రతీ ఏడాది తలసరి ఆదాయం పెరుగుదల ఆధారంగా మూడు భాగాలుగా విభజించగా.. ఇందులో 2శాతం లోపు, మధ్యస్థంగా 2.1-4 శాతం, 4 శాతం ఎగువన నమోదయిన రాష్ట్రాలను పరిశీలనకు తీసుకున్నారు. కాగా కొన్ని రాష్ట్రాలు 2023-24కు సంబంధించిన ఎన్ఎస్‌డిపిని లెక్కించలేదు. కాగా 2018-19 నుంచి 2022-23 నాటి తలసరి ఆదాయాలను విశ్లేషించగా.. తక్కువ ఆదాయాలు కలిగిన చోట బిజెపికి భారీ నష్టమే జరిగింది. తలసరి ఆదాయం 2 శాతం దిగువన ఉన్న హర్యానాలో బిజెపికి ఓటింగ్ 12.1 శాతం తగ్గింది. జారండ్‌లో 7 శాతం, ఉత్తరాఖండ్‌లో 4.9 శాతం, బిహార్‌లో 3.6 శాతం, ఢిల్లీలో 2.5 శాతం, మహారాష్ట్రలో 1.6 శాతం చొప్పున బిజెపి ఓట్లకు ఎసరు పడింది. కాగా 2.1-4 శాతం మధ్య తలసరి ఆదాయం పెరిగిన తెలంగాణలో 15.4 శాతం, పంజాబ్‌లో 8.9శాతం, మిజోరంలో 1శాతం చొప్పున ఓట్లు పెరగ్గా.. పశ్చిమ బెంగాల్‌లో 1.9 శాతం, ఉత్తర ప్రదేశ్‌లో 8.6 శాతం, హిమాచల్ ప్రదేశ్‌లో 13.3 శాతం చొప్పున ఓట్లు తగ్గాయి. తలసరి ఆదాయం 4 శాతం ఎగువన పెరిగిన ఆంధ్రప్రదేశ్‌లో 10.3 శాతం, తమిళనాడులో 7.6 శాతం, ఒడిస్సాలో 6.4 శాతం చొప్పున ఓట్లు పెరగ్గా..

గుజరాత్‌లో 1.2 శాతం, కర్నాటకలో 5.6 శాతం, రాజస్థాన్‌లో 9.9 శాతం, అరుణచల్ ప్రదేశ్‌లో 10 శాతం చొప్పున తగ్గాయి. తలసరి ఎన్ఎస్‌డిపి వృద్ధి రేటు 4 శాతానికి పైగా ఉన్న తొమ్మిది రాష్ట్రాల్లో ఓట్ల వాటా పెరిగింది. గుజరాత్, రాజస్థాన్, కర్నాటక, అరుణాచల్ ప్రదేశ్, వాటి తలసరి ఆదాయంలో అధిక వద్ధి రేటు ఉన్నప్పటికీ బిజెపి ఓట్ల వాటాలో తగ్గుదల కనిపించింది. స్థూలంగా ఆర్థికంగా వెనుకబడిన లేదా గడిచిన ఐదేళ్లలో తలసరి ఆదాయాలు అంతంత మాత్రమే పెరిగిన చోట బిజెపికి గట్టి దెబ్బనే తగిలిందని స్పష్టమవుతోంది.

# కుంకుమ పువ్వు తింటే పిల్లలు
# తెల్లగా పుట్టరు.. అయినా ఎందుకు తినాలి?



గర్భంతో ఉన్నప్పుడు కుంకుమ పువ్వు తింటే పిల్లలు తెల్లగా పుడుతారని అంటారు పెద్దలు. కానీ ఇదంతా అపోహ అని.. శిశువు చర్మం రంగును మార్చే గుణాలు ఇందులో లేవని చెప్తారు నిపుణులు. పుట్టబోయే బిడ్డ కలర్ తల్లిదండ్రుల జీన్స్ పై ఆధారపడుతుందని వివరిస్తారు. అయినా సరే పెగ్నెన్సీ సమయంలో వైద్యులు సాఫ్రాన్ తీసుకోవాలని సలహా ఇస్తారు. ఎందుకు? ఏంటి? అనే విషయాలు తెలుసుకుందాం. 1. కుంకుమ పువ్వులో యాంటీ ఆక్సిడెంట్స్ సమృద్ధి గా ఉంటాయి. ఇవి తల్లి, బిడ్డ పూర్తి సంరక్షణకు సాయపడతాయి. ఈ సమయంలో మదర్ వాపుతో బాధపడుతున్నట్లయితే ఉపశమనం కలిగిస్తుంది. 2. కుంకుమ పువ్వు మలబద్ధకాన్ని నివారిస్తుంది. సాధా రణంగా గర్భిణులు ఈ సమయంలో ఈ సమస్యతో బాధపడుతుంటారు. పాలు లేదా గంజిలో దీన్ని కలుపుకుని తీసుకున్నట్లయితే జీర్ణక్రియ మెరుగుపడుతుంది. జీర్ణ సమస్యల నుంచి రిలీఫ్ అవుతారు. 3. ఈ సమయంలో మానసిక ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉంటుంది. కాబట్టి యాంటీ డిప్రెసెంట్ లక్షణాలు కలిగిన కుంకుమ పువ్వు మానసిక కల్లోలాన్ని నివారించి ప్రశాంతతను ఇవ్వడంలో హెల్ప్ చేస్తుందని చెప్తున్నారు నిపుణులు.4. మొదటి మూడు నెలల్లో వచ్చే ప్రధాన సమ స్యలలో మార్నింగ్ సిక్‌నెస్ ఒకటి. కాగా ఒక మోస్తరు పరిమాణంలో కుంకుమపువ్వు తీసుకోవడం వల్ల ఆ ఫీలింగ్ తగ్గుతుంది. వికారం నుంచి ఉపశమనం లభిస్తుంది.

# పెరుగుతున్న దేశీయ విమాన ప్రయాణికులు




దేశీయ విమాన ప్రయాణికుల సంఖ్య వార్షిక ప్రాతిపదికన 5.1 శాతం పెరిగింది. మే నెలలో దేశీయ ప్రయాణికుల సంఖ్య 13.89 కోట్లుగా నమోదైంది. ఇది కోవిడ్ ముందు స్థాయి కంటే ఇది14 శాతం ఎక్కువని రేటింగ్ ఏజెన్సీ ఇక్రా తెలిపింది. దేశీయ, అంతర్జాతీయ ప్రయాణికుల ట్రాఫిక్‌కూడా స్థిరంగా పెరుగుతోందని, ఇది 2024-25 ఆర్థిక సంవత్సరంలోనూ కొనసాగుతుందని తెలిపింది. మే నెలలో విమానయాన సంస్థల సామర్థ్యం గత సంవత్సరం ఇదే కాలంతో పోల్చితే 6 శాతం పెరిగిందని, ఏప్రిల్ కంటే ఇది 2 శాతం అధికగమని తెలిపింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో దేశీయ విమానయాన ప్రయాణికుల సంఖ్య 15.4 కోట్లుగా ఉన్నట్లు ఇక్రా తెలిపింది. అంతకు ముందు సంవత్సరం కంటే ఇది 13 శాతం ఎక్కువ. కోవిడ్ కంటే ముందు దేశీయ విమాన ప్రయాణికుల సంఖ్య 14.2 కోట్లుగా ఉంది.ఈ సంఖ్యను ప్రస్తుతం విమా నయాన సంస్థలు అధికమించాయి. భారత్ నుంచి అంతర్జాతీయ ప్రయాణికులు 2023-24లో 2.96 కోట్లుగా ఉన్నారు. అంతకు ముందు సంవత్సరం కంటే ఇది 24 శాతం ఎక్కువ. కోవిడ్ కాలం ముందు కంటే ప్రస్తుతం టికెట్ ధరలు పెరిగాయని తెలిపింది. విమానయాన సంస్థల నిర్వహణలో విమాన ఇంధనం ఏటీఎఫ్ ధరలు ఎయిర్ క్రాఫ్ట్ లీజ్ చెల్లింపులు, ఇంజిన్, విమానాల నిర్వహణ వ్యయాలు 45-60 శాతం వరకు ఉంటాయని ఇక్రా తెలిపింది. సంఖ్య 15.4 కోట్లుగా ఉన్నట్లు ఇక్రా తెలిపింది. అంతకు ముందు సంవత్సరం కంటే ఇది 13 శాతం ఎక్కువ. కోవిడ్ కంటే ముందు దేశీయ విమాన ప్రయాణికుల సంఖ్య 14.2 కోట్లుగా ఉంది. ఈ సంఖ్యను ప్రస్తుతం విమానయాన సంస్థలు అధికమించాయి. భారత్ నుంచి అంతర్జాతీయ ప్రయాణికులు 2023-24లో 2.96 కోట్లుగా ఉన్నారు. అంతకు ముందు సంవత్సరం కంటే ఇది 24 శాతం ఎక్కువ. కోవిడ్ కాలం ముందు కంటే ప్రస్తుతం టికెట్ ధరలు పెరిగాయని తెలిపింది. విమానయాన సంస్థల నిర్వహణలో విమాన ఇంధనం ఏటీఎఫ్ విమానయాన ఇండస్ట్రీ 2022-23 ఆర్థిక సంవత్సరంలో 170-175 బిలియన్ డాలర్ల నష్టాన్ని ఎదుర్కొన్నాయి. విమాన ఇంధన ధరలు, డాలర్‌తో రూపాయి మారకం విలువ తగ్గం మూలంగా ఎక్కువ నష్టాలు నమోదైనట్లు తెలిపింది. చాలా విమానయాన సంస్థల రుణాలు డాలర్ టర్మ్‌లో ఉంటున్నాయి. దీని వల్ల రూపాయి విలువతగ్గితే రుణ భారం పెరుగుతోంది. 2023-24 ఆర్థిక సంవత్సరం మాదిరిగానే 2024-25 ఆర్థిక సంవత్సరంలో విమానయాన సంస్థలు 30-40 బిలియన్ డాలర్ల నికర నష్టాన్ని నమోదు చేసే అవకాశం ఉందని ఇక్రా అంచనా వేసింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో చేసిన నికర నష్టం 70-175 బిలియన్ డాలర్లతో పోల్చితే ఇది చాలా తక్కువని ఇక్రా తెలిపింది. విమాన ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరగడంతోనే విమాన యాన సంస్థల నష్టాలు కూడా అదే స్థాయిలో తగ్గుతున్నాయని పేర్కొంది.

# చెత్త సేకరణలో ఆదాయ మార్గాలు

**కరీంనగర్,తెలంగాణ దిశ:** నివాసిత ఇళ్ల నుంచి గత కొన్నేళ్లుగా చెత్త సేకరణకు నెలవారీ రుసుము వసూలు చేస్తుండగా.. అదే తరహాలో వాణిజ్య సంస్థలు, దుకాణాల నుంచి చెత్త సేకరణను పూర్తిగా ప్రైవేటుకు అప్పగించాలని నిర్ణయించారు. హైదరాబాద్ జీహెచ్ఎంసీ మాదిరిగా ప్రధాన, అంతర్గత రహదారులలో ఉన్న దుకాణాల నుంచి చెత్త తీసుకెళ్లడానికి ప్రైవేటు ఏజెన్సీకి టెండర్ ద్వారా అప్పగించేందుకు కసరత్తు చేస్తున్నారు. నగర పాలికకు ఆదాయం పెరగడంతోపాటు బల్దియాపై భారం తప్పనుంది. ఈ మేరకు ఇటీవల జరిగిన సర్వసభ్య సమావేశంలో పాలకవర్గ సభ్యులు తీర్మానం చేశారు. త్వరలోనే టెండర్ నిర్వహించి ఆదాయం పెంచుకుంటామని నగర మేయర్ వై.సునీల్‌రావు తెలిపారు. నగరంలోని దుకాణాలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, ఆసుపత్రులు, కల్యాణ మండపాలు, హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు, బేకరీలు, మెస్‌లు, కిరాణ దుకాణాలు, గెస్ట్ హౌస్ తదితర వాణిజ్య సంస్థల ద్వారా వచ్చే తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేందుకు టెండర్ నిర్వహించనున్నారు. వీటి కోసం ప్రస్తుతం నాలుగు ట్రాక్టర్లు, 16 మంది కార్మికులు పని చేస్తుండగా ఏడాదికి రూ.30 లక్షలు ఖర్చు అవుతుంది. ఆ మొత్తాన్ని యూజర్ ఛార్జీల చొప్పున వసూలు చేస్తున్నారు. పైగా ఫిర్యాదులు కూడా వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఇళ్ల తరహాలోనే వీటికి ప్రైవేటుగా అప్పగించేలా వివరాలు సేకరించారు. రూ.40 లక్షలకు తగ్గకుండా ఆదాయం వచ్చేలా కార్యాచరణ తీసుకుంటున్నారు. నగరపాలికకు సైతం కార్మికులు,




నాలుగు ట్రాక్టర్లు ఇతర డివిజన్ అవసరాలకు వినియోగించుకోవడానికి వెసులుబాటు కలుగుతుంది. ప్రతి దుకాణం నుంచి, సంస్థ నుంచి ప్రైవేటుగా చెత్త సేకరించనున్నారు. ప్రస్తుతం రాత్రి, ఉదయం చెత్తంతా రోడ్ల మీద పడేస్తున్నారు. పారిశుద్ధ్య పనులకు విఘాతం కలుగుతుంది. ప్రైవేటు ఏజెన్సీల ద్వారా చెత్తను సేకరించి యూజర్ ఛార్జీలు వసూలు చేయనున్నారు. చెత్త వేసినా, వేయకపోయినా ప్రతి దుకాణం నుంచి నిర్ణీత మొత్తాన్ని వసూలు చేస్తారు. రోడ్డుపై చెత్త వేయడం తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. స్వచ్ఛ ఆటోలు కేవలం నివాసిత ఇళ్ల నుంచే చెత్తను క్రమం తప్పకుండా తీసుకెళ్లే అవకాశాలుంటాయి. ప్రస్తుతం కొన్ని డివిజన్లలో వాణిజ్య సంస్థలకే ప్రాధాన్యం ఇస్తూ ఇళ్ల నుంచి చెత్తను తీసుకేళ్లేందుకు మొండికేస్తున్నారు.

# కబ్జాదారుల ఆగడాలకు ముకుతాడు

పెద్దపల్లి,తెలంగాణ దిశ:ప్రభుత్వ స్థలాలు యథేచ్ఛగా కబ్జాకు గురవుతున్నాయి. రూ.కోట్ల విలువైన భూములు హారతికర్పూరంలా కరిగిపోతున్నాయి. చెరువు శిఖం భూములు కనుమరుగవుతున్నాయి. ఆయా అంశాలపై కలెక్టర్ కోయ శ్రీహర్ష దృష్టి సారించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు ప్రారంభించారు. ఇందులో రెవెన్యూ, పోలీసు, నీటిపారుదల, గనుల శాఖలను భాగస్వామ్యం చేశారు. జిల్లా స్థాయిలో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ టాస్క్‌ఫోర్స్ కమిటీని నియమించారు. ఎక్కడ అడుగు స్థలం కబ్జాకు గురయినా అధికారులు బాధ్యులపై చర్యలు తీసుకోనున్నారు.జిల్లాలో ఇప్పటి వరకు భూముల కబ్జాపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించారు. ఇక నుంచి ఎక్కడ చిన్న కబ్జా జరిగినా అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని సత్వరం విచారణ చేపడతారు.శిథిలమైన ప్రభుత్వ భవనాలు, భూసేకరణ చేసిన భూములు, ప్రభుత్వ స్థలాల్లో అంగుళం కబ్జాకాకుండా నిరంతరం



పర్యవేక్షించనున్నారు. సంబంధిత శాఖల సమన్వయంతో హద్దులు నిర్ణయిస్తారు.గత కొన్నాళ్లుగా చెరువులు, కుంటల శిఖం భూములు రీసర్వేకు నోచుకోవడంలేదు. ఆయకట్టు రైతులు మొరపెట్టుకున్నా. .అధికారులు పట్టించుకోవడంలేదనే ఆరోపణలున్నాయి.

# అక్కరకు రాని అభివృద్ధి పనులు



**గోదావరిఖని,తెలంగాణ దిశ:** అధికారులు, పాలకుల అనాలోచిత అభివృద్ధి పనులతో రామగుండం ప్రజలకు పాట్లు తప్పడం లేదు. అవసరమైన చోట పనులు చేపట్టకుండా.. అవసరం లేనిచోట చేపట్టడంతో ప్రజాధనం వృథా అవుతుంది. రామగుండం నగరపాలికలో గత రెండు దశాబ్దాల్లో ఇలా రూ.కోట్ల పనులు జరిగాయి. ఈ ప్రాంతాభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు కేటాయిస్తే వాటిని సక్రమంగా వినియోగించి ప్రజలకు సదుపాయాలు కల్పించాల్సిన అధికారులు స్థానిక అవసరాలను గుర్తించకుండా నిర్మాణాలు చేపడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పూర్తి చేసిన నిర్మాణాలను వినియోగంలోకి తేవడంలో వారు నిర్లక్ష్యం చూపుతున్నారు. పలు నగరపాలిక భవనాలు వినియోగానికి నోచుకోకుండానే శిథిలమౌతున్నాయి. సుమారు ఏడేళ్ల క్రితం నగరపాలక కూరగాయల మార్కెట్పైన రాష్ట్ర ప్రభుత్వ నిధులు రూ.1.1 కోట్లతో రేకుల షెడ్లు నిర్మించారు. కూరగాయల వ్యాపారులు అభ్యంతరం వ్యక్తం చేసినా పట్టించుకోలేదు. శిథిల కూరగాయల మార్కెట్ భవనానికి అవసరమైన మరమ్మతులు చేసి వ్యాపారాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలనే వినతులను ఏమాత్రం పట్టించుకోని పాలకవర్గం పై అంతస్తులో నిర్మాణాలు చేపట్టింది. ఇదేమంటే నగరంలో రోడ్లపైన అమ్మకాలు చేపట్టే చిరు వ్యాపారులను మార్కెట్ పైఅంతస్తులోకి తరలిస్తామని చెప్పిన ప్రజాప్రతినిధులు ఆ దిశగా ప్రయత్నాలు చేయలేదు. కింది అంతస్తులోనే వ్యాపారాలు లేక ఇబ్బంది పడుతుండగా పై అంతస్తులోకి వెళ్లి కొనుగోలు చేసే పరిస్థితుల్లేవు. నగరపాలిక ప్రాంతంలోనే అతి పెద్ద వారాంతపు సంత గోదావరిఖనిలో ఉంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక నిధులు రూ.4 కోట్లతో నగరంలోని వారాంతపు సంతల్లో షెడ్లు నిర్మించారు. ఇందులో నగరంలోని వారాంతపు సంతల్లో దాదాపుగా సరిపోయే రీతిలో షెడ్లు నిర్మాణం చేపట్టగా గోదావరిఖనిలో మాత్రం అయిదో వంతు గద్దెలపైన మాత్రమే షెడ్లు వేశారు.

మిగతా గద్దెలపై వ్యాపారాలు చేసుకునే వారు ఎండ, వానలకు గొడుగులను రక్షణగా పెట్టుకుంటున్నారు. గోదావరిఖనిలోని కూరగాయల మార్కెట్ భవనంపై అంతస్తులో నిర్మించిన షెడ్లను వారాంతపు సంతలో నిర్మించి ఉంటే వ్యాపారులు,ప్రజల ఇక్కట్లు తప్పడంతో పాటు నిధులు సద్వినియోగమైన ట్లుగా ఉండేది. ఇప్పుడేమో మార్కెట్ పై అంతస్తులో నిర్మాణాలు నిరుపయోగమై నిధులు వృథా కాగా వారాంతపు సంతలో పాట్లు తప్పడం లేదు. నిరుపయోగ నిర్మాణాలను వినియోగంలోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తాం. నిధుల లభ్యత ప్రకారంగా అవసరమైన చోట అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం. జిల్లా మంత్రి, ఎమ్మెల్యే చొరవతో రామగుండం అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల చేస్తున్నారు. త్వరలోనే అభివృద్ధిలో రామగుండం ఆదర్శంగా నిలవనుంది.

# కాలుష్యం చెర.. వీడేదెన్నడు?

**జగిత్యాల,తెలంగాణ దిశ:** నీటి వనరులు, భూగర్భ జలాలను మురుగు నీరు కలుషితం చేస్తోంది. మురుగునీటిని శుద్ధి చేయడం, రీసైకిల్ చేసిన జలాన్ని సమీపంలోని నీటి వనరుల్లోకి వదిలే దిశగా స్వచ్ఛ భారత్ మిషన్ 2.0 పథకం కింద రాష్ట్రంలోని అన్ని పురపాలికల పరిధిలో సీవరేజ్ ట్రీట్మెంటు ప్లాంటు(ఎస్‌టీపీ)లు ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. ఎస్‌టీపీల నిర్మాణం కోసం తమవంతు వాటాగా 50 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం కింద నిధులు కేటాయించేలా పథకానికి రూపకల్పన చేసింది. ఉమ్మడి జిల్లాలో సిరిసిల్లలో అప్పటికే పనులు ప్రారంభం కాగా మిగతా 13 మున్సిపాలిటీల పరిధిలో ఎస్‌టీపీలు ఏర్పాటు చేసేందుకు గత ప్రభుత్వ హయాంలో అంచనాలు రూపొందించారు. ప్రతిపాదనలు సిద్ధం చేసి రెండేళ్లు దాటుతున్నా కార్యరూపం దాల్చడం లేదు. పరిపాలన అనుమతులు, రాష్ట్ర వాటా కింద నిధులు కేటాయింపులో జాప్యం ప్రధాన కారణంగా నిలుస్తోంది. ఎస్‌టీపీల ఏర్పాటు కోసం పట్టణ జనాభా ఆధారంగా రోజుకు సగటున వినియోగించిన నీటిని లెక్కిస్తారు. ఒక వ్యక్తి రోజుకు సగటున 135 లీటర్ల నీరు వినియోగిస్తారని అంచనా. వినియోగించిన నీరు కాలువల్లో ప్రవహిస్తూ శివారు ప్రాంతాలకు చేరేలోపు ఇంకిపోవడం, ఆవిరి అవుతుంటుంది. ఇదంతా 30 శాతం వరకు ఉంటుండగా, తక్కిన మురుగునీటి అంచనాకు అనుగుణంగా ఎంత సామర్థ్యంతో ఎస్‌టీపీ నిర్మించాలనేది ఖరారు చేస్తారు. ఇందుకోసం పట్టణంలో కాలువల ద్వారా మురుగునీరు ప్రవహిస్తున్న ప్రాంతాలను గుర్తిస్తారు. ఎస్‌టీపీ నిర్మించేందుకు, సామర్థ్యానికి అనుగుణంగా 2 నుంచి 3 ఎకరాల ప్రభుత్వ భూమిని సేకరిస్తారు. కాలువల ద్వారా వచ్చిన మురుగునీటిని ఎస్‌టీసీలోకి తరలించేందుకు వీలుగా అనుసంధాన( ఇంటర్‌సెప్షన్) పైపులైన్ నిర్మిస్తారు. పైపులైన్ ద్వారా తరలించిన మురుగునీటిని ఎస్‌టీపీలో శుద్ధి చేస్తారు. అనంతరం శుద్ధ జలాన్ని సమీపంలోని నీటి వనరుల్లోకి వదులుతారు. మురుగునీరు కారణంగా కాలుష్యమవుతన్న నదులపై జాతీయ స్థాయిలో చర్యలకు ఉకప్రమించిన జాతీయ హరిత ప్రత్యేక న్యాయస్థానం(నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్), రెండో ప్రాథమ్యంగా రాష్ట్రాల్లోని మున్సిపాలిటీలపై దృష్టిసారించింది. ఈ క్రమంలో సత్వరం సక్రమమైన చర్యలు తీసుకోకుంటే



భారీ జరిమానా విధిస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించింది. దీంతో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అన్ని మున్సిపాలిటీల పరిధిలో ఎస్‌బీఆర్( సీక్వెన్సింగ్ బ్యాచ్ రియాక్టర్) సాంకేతిక పరిజ్ఞానంతో ఎస్‌టీపీలు నిర్మించేందుకు సన్నాహాలు చేసింది. ఈ మేరకు ఇంజినీరింగ్ అధికారులు సమగ్ర ప్రాజెక్టు రిపోర్టులు సైతం సిద్ధం చేశారు. ప్రజారోగ్యశాఖ పర్యవేక్షణలో చేపట్టే ఎస్‌టీపీల నిర్మాణాలు రెండేళ్లలో పూర్తి చేయాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం గతేడాదే ఆమోదం తెలిపినప్పటికీ పరిపాలన అనుమతులు, నిధుల కేటాయింపులో జాప్యం కారణంగా నిర్మాణానికి నోచుకోవడం లేదు. ఉమ్మడి జిల్లాలోని మున్సిపా లిటీల్లో ఎస్‌టీపీలు ఏర్పాటు చేసేందుకు రూ.145 కోట్లు అవసర మని అంచనాలు రూపొందించగా, ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ.69 కోట్లు, రూ.77 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి ఇవి కాకుండా బల్దియాల పరిధిలో కాలువలు సక్రమంగా లేకపోవడం, రహదారులు వెడల్పుగా లేని ప్రాంతాల్లో భూగర్భ కాలువలు నిర్మించి ఎస్‌టీపీలకు అనుసంధానించాలని ప్రజాప్రతినిధుల నుంచి వినతులు వచ్చాయి. ఉమ్మడి జిల్లాలో 201 కి.మీ మేర భూగర్భ కాలువలు నిర్మిం చాల్సి ఉంటుందని నిర్ధారించారు. వీటికి ఒక్కో కి.మీ కనీసం రూ.70 లక్షల చొప్పున రూ.141 కోట్లు అవసరమని ఇంజినీరింగ్ అధికారులు అంచనాకు వచ్చారు

# గ్రీన్‌సిటీలో పెచ్చుమీరిపోతున్న అక్రమాలు



**మంచిర్యాల,తెలంగాణ దిశ:** మున్సిపాలిటీకి అప్పగించిన రోడ్లను సైతం ఆక్రమించి కట్టడాలు నిర్మిస్తున్నారు. కార్మెల్ స్కూల్ నుంచి గ్రీన్‌సిటీకి వెళ్లే ట్కప్లె ఓవర్ గోడ పక్కనే రోడ్డు ఉంది. ఆరోడ్డు పక్కనే ఉన్న కొద్ది పాటి స్థలం(ఈ స్థలం లే-అవుట్ చేసినప్పుడు రోడ్డు కింద మున్సిపాలిటీకి అప్పగించారు)లో రెండు రూమ్‌లు నిర్మించేందుకు ఓవ్యక్తి సిద్ధమయ్యాడు. గ్రీన్‌సిటీలో బట్టలు ఇస్త్రీ చేస్తూ, ఇండ్లలో పాచి పనులు చేసే వ్యక్తి కుటుంబానికి ట్కప్లె ఓవర్ గోడ పక్కన ఉన్న ల్యాండ్‌ను గ్రీన్‌సిటీలో ఉండే ఓ పెద్ద మనిషి విక్రయిం చిన ట్లు తెలిసింది. సదరు వ్యక్తి తన ఊరిలో ఉన్న కొద్దిపాటి స్థిరాస్తులు విక్రయించి రూ.4 లక్షలు ఇచ్చికొన్నట్లు సమాచారం.

ఆ స్థలంలో ముందు చిన్న టేలా పెట్టుకున్నాడు. ఆపై అదే స్థలం(మున్సిపాలిటీ)లో ఉదయం రూమ్‌లు కడుతున్నారనే సమాచారమందుకున్న 'నమస్తే తెలంగాణ' అక్కడకి వెళ్లి ఫొటోలు తీసింది. అదే సమయంలో అక్కడికి టౌన్ ప్లానింగ్ అధికారులు సైతం వచ్చారు.

విషయం తెలుసుకున్న పెద్ద మనిషి తనపైకి ఎక్కడ వస్తుందోనని సాయంత్రం నిర్మించిన పునాది నుంచి రాళ్లు తీసి రాళ్లవాగు ప్రహరీ పక్కన పెట్టేశారు. దీంతో ఆ బరువు తట్టుకోలేక రాళ్ల వాగు ప్రహరీ 30 మీటర్ల నుంచి 35 మీటర్ల వరకు కూలిపోయి.. వాగులో పడిపోయింది.

దీంతో కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం రాకపోకలు సాగించే మార్గంలో ఇలా ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేయడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. అత్యాశకుపోయి రాళ్లవాగు ప్రహరీ కూలేందుకు కారణమైన వ్యక్తులపై మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకుంటారా..లేదా అనేది వేచి చూడాలి. ఉదయంఈ అక్రమ కట్టడాన్ని పరిశీలించిన టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలుసుకుందామనిసంప్రదించగా ఫోన్‌లో అందుబాటులోకి రాలేదు..

# అసంపూర్తి పనులు.. మౌలిక వసతుల కరవు..?

**పెద్దపల్లి,తెలంగాణ దిశ:** సుల్తానాబాద్ బాలికల ఉన్నత పాఠశాలలో మన ఊరు-మన బడి కింద రూ.20 లక్షలతో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులు నిర్మాణం గోడలకే పరిమితమైంది. పెద్దపల్లి పట్టణం మచిలిఖేడ ప్రాథమిక ఉర్దూ పాఠశాల ముందు మురుగు నీటి దుర్వాసన విద్యార్థులను అనారోగ్యానికి గురి చేస్తోంది. ఇక్కడ 24 మంది విద్యార్థులుండగా అమ్మ ఆదర్శ కమిటీలో వంటశాల, మూత్రశాలల నిర్మాణం గోడలకే పరిమితమైంది. పట్టణంలోని మురుగు నీరు ఈ కాలువ నుంచే ప్రవహిస్తోంది. ఓదెల మండలం హరిపురం ప్రాథమికోన్నత పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో పశువులు సంచరిస్తున్నాయి. శ్మశాన వాటిక సమీపంలో బడి ఉండటం శవాలను కాల్చివేసే సమయంలో గదుల్లోకి పొగ వస్తుందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత వేధిస్తోంది. రెండేళ్లుగా 'మన ఊరు-మన బడి' పనులు ఎక్కడికక్కడే అసంపూర్తిగా వెక్కిరిస్తున్నాయి. ఇటీవల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పర్యవేక్షణలో పనులు మొక్కుబడిగా సాగుతున్నాయి. జిల్లాలో 539 పాఠశాలల్లో 26,215 మంది విద్యార్థులు చదువుతున్నారు.

విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, తాగునీటి, ఆట స్థలాలు అందుబాటులో లేవు. బడుల్లో ప్రహరీ లేకపోవడంతో పందులు, పశువులు సంచరిస్తున్నాయి. రాత్రివేళల్లో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. వేసవిసెలవుల



తర్వాత నేడు పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి.

అధికారులు, గుత్తేదారుల నిర్లక్ష్యంతో విద్యార్థులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. రెండేళ్ల క్రితం మన ఊరు-మన బడి కింద 191 పాఠశాలల్లో రూ.కోట్ల నిధులతో హడావుడిగా పనులు ప్రారంభించినా పావలా వంతు ప్రగతి పూర్తికాలేదు. మండలానికి రెండు ఆదర్శ పాఠశాలల్లో నిర్మాణం తప్పా మిగిలిన చోట్ల ముందడుగు పడలేదు. నిధుల కొరత, ఇతర కారణాలతో ప్రగతి ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల 531 పాఠశాలల్లో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పర్యవేక్షణలో చేస్తున్న ప్రగతిలో అదే నిర్లక్ష్యం కొనసాగుతోంది.

# అర్హత ఉన్నా రుణమాఫీ మాఫీకి నోచుకోని రైతన్న..?



**హైదరాబాద్,తెలంగాణ దిశ:**కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పంట రుణమాఫీ గందరగోళంగా మారింది. అర్హత ఉన్న రైతులు కూడా రుణమాఫీకి నోచుకోవటం లేదు.అడ్డగోలు నిబంధనలతో కోతలు పెడుతూ మెజా రిటీ రైతులకు ప్రభుత్వం మొండిచేయి చూపిస్తున్నది. దీంతో ప్రభుత్వ తీరుపై రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమకు రుణమాఫీ ఎందుకు కాలేదు? అంటూ ప్రశ్నిస్తున్నారు. అన్ని అర్హతలు ఉన్నప్పటికీ రుణమాఫీఎందుకు కాలేదో చెప్పాలంటూ ఏఈవోలు, బ్యాంకు అధికారు లను నిలదీస్తున్నారు. కొన్నిచోట్ల రైతులు బ్యాంకుల ముందు ధర్నాలు చేస్తున్న పరిస్థితి ఏర్పడింది. మొన్న వరంగల్‌లో, నేడు ఆసిఫాబాద్‌లో రైతులు బ్యాంకులఎదుట ధర్నాకుదిగారు. రైతులకు సమాధానం చెప్పలేక అధికారులు చేతులెత్తేస్తున్నారు. పైనుంచి వచ్చిన జాబితా ప్రకారమే రుణమాఫీ చేస్తున్నామని చెప్తున్నారు. దీంతో రుణమాఫీ ప్రక్రియ రైతుల్లో గందరగోళం నింపింది. తమకు ఎందుకు రుణమాఫీ కాలేదో తెలియక రైతులు అయోమయానికి, ఆందోళనకు గురవుతున్నారు. రుణమాఫీకి సంబంధించి కలెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని, ఇం దులో 70 లక్షల మందికి రుణ ఖాతాలు ఉన్నాయని, వీరందరికీ రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు. కానీ అమల్లోకి వచ్చేసరికి మాత్రం అర్హుల సంఖ్యలో అడ్డంగా కోతపెట్టేశారు. సీఎం చెప్పిన ప్రకారం 70 లక్షల మందికి రుణమాఫీ కావాలి. కానీ ప్రభుత్వం కేవలం 32 లక్షల మందికే రుణమాఫీ చేస్తున్నట్టు తెలిసింది. ఇందుకోసం ప్రభుత్వం అత్యంత కఠిన నిబంధనలు అమలు చేసినట్టు సమాచారం. అంటే దాదాపు అర్హులైన 40 లక్షల మంది రైతులకు రుణమాఫీలో ప్రభుత్వం మొండి చేయి చూపింది. రుణమాఫీకి పాస్ పుస్తకమే ప్రామాణికమన్న సీఎం రేవంత్‌రెడ్డి ఆ తర్వాత అత్యంత కఠిన నిబంధనలను అమలు చేస్తున్నారు. ముఖ్యంగా మూడు నిబంధనల ఆధారంగా రుణమాఫీని అమలు చేస్తున్నట్టు తెలిసింది. రేషన్‌కార్డు లేని కుటుంబాలకు రుణమాఫీ చేయడం లేదు. దీంతోపాటు ఆదాయ పన్ను చెల్లించే వారికి కూడా రుణమాఫీ జాబితాలో చోటు దక్కలేదు. ఇక ప్రభుత్వ ఉద్యోగులకు కూడా రుణమాఫీలో ప్రభుత్వం చేయి చూపింది. ఈ మూడు నిబంధనల ఆధారంగా ఆయా కుటుంబాల్లోని ఒక్కరికి కూడా రుణమాఫీ చేయడం లేదు. ఈ మూడు నిబంధనల కారణంగానే మెజారిటీ రైతులు రుణమాఫీకి దూరమైనట్టు తెలిసింది.

# యువతలో మార్పు తెచ్చేందుకు 'మిషన్ పరివర్తన్'..




**నల్లగొండ,తెలంగాణ దిశ:** డ్రగ్స్, గంజాయికి దూ రంగా ఉండేలా యువతలమార్పు తెచ్చేందుకే 'మిషన్ పరివర్తన్' అని కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నా రు. జిల్లా వ్యాప్తంగా గంజాయి తాగుతూ పట్టుపడిన 60మంది యువకులకు జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో నిర్వహించిన కౌన్సిలింగ్‌లో ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడ ుతూ, పోలీసశాఖ జిల్లాను గంజాయి, మాదక ద్రవ్యాల రహితంగా మార్చేందుకు 'మిషన్ పరివర్తన్' పేరుతో యువతలో మార్పు తీసు కొచ్చేందుకు ప్రయత్నించడం గొప్ప విషయమన్నారు. మనిషి జీవితంలో 15-30 ఏళ్ల వయసు చాలా ముఖ్యమైనదని, జీవితాన్ని మలుచుకునే దశలో మాదక ద్రవ్యాలకు బానిసవడం ద్వారా జీవితాలు నాశనం అవుతున్నాయన్నారు. తల్లిదండ్రులు సైతం పిల్ల ల నడవడిక, వ్యవహార శైలిపై శ్రద్ధ చూపాలన్నారు. పిల్లలు వ్యసనాలకు బానిసలు కాకుండా తొలుత తల్లిదండ్రుల్లో అవగాహన రావాలన్నారు. ఎస్పీ శరత్‌చంద్ర పవార్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసస్టేషన్ల పరిధిలో గంజాయి టెస్టింగ్ కిట్లను అందుబాటులో ఉంచామన్నారు. ప్రతి రోజూ డ్రంకెన్ డ్రైవ్‌లా గంజాయిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. ఒకసారి గంజాయి, ఇతర మత్తు పదార్థాలు తీసుకుంటే ఆరు నెలల వరకు దాని ప్రభావం శరీరంలో ఉంటుందన్నారు.

గంజాయి తీసుకునేవారికి ఒకటి రెండుసార్లు కౌన్సిలింగ్ ఇచ్చి మళ్లీ పరీక్ష చేస్తామని, మళ్లీ మాదక ద్రవ్యాలు సేవించి పట్టుపడితే ఆరు నెలల వరకు జైలు శిక్ష ఉంటుందన్నారు. మాదక ద్రవ్యాలు విక్రయించినా, తీసుకున్నా డయల్ 100, మొబైల్ నంబర్ 8712670266కు గానీ,సంబంధిత పోలీసస్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారంఇచ్చినవారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. అనంతరం ప్రముఖసైక్రియాటిస్ట్ డాక్టర్ శివకుమార్ పలువీడియోల ద్వారా యువకులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఏఎస్పీ రాములునాయక్, డీఎస్పీలు రమేష్, కొలను శివరాంరెడ్డి, సీఐలు డానియల్‌కుమార్, రవికుమార్, ఆర్ఐ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరని పేదల సొంతింటి కల?



**పాలకుర్తి,తెలంగాణ దిశ:** లక్ష్యం బాగున్నా.. క్షేత్రస్థాయిలో వాటి నిర్మాణం, ఎంపిక మాత్రం ఒక అడుగు ముందుకు, నాలుగు అడుగులు వెనక్కి అన్నట్లు సాగుతోంది. జిల్లాలో 4,372 రెండు పడక గదుల ఇళ్లను ప్రభుత్వం గతంలో మంజూరు చేసింది. పాలకుర్తిలో 2,034, జనగామలో 1,193, స్టేషన్‌ఘన్‌పూర్‌లో 1,145 మంజూరయ్యాయి. మూడు నియోజకవర్గాల్లో ఇప్పటివరకు కేవలం 670 మందికి మాత్రమే కేటాయించారు. ఒక మండలంలో రెండు, మూడు గ్రామాలు మినహా, మిగతా ఏ పల్లెల్లో ఇప్పటి వరకు నిర్మాణాలు పూర్తిస్థాయిలో జరగలేదు. పూర్తయిన చోట లబ్ధిదారులను గుర్తించినా, కేటాయించలేదు. నిర్మాణ ప్రదేశాలు పిచ్చిమొక్కలు, నీటి మడుగులతో అధ్వానంగా తయారయ్యాయి. ఉన్నత, దిగువ స్థాయి అధికారులు పలుమార్లు సమీక్షించినా పనుల్లో మాత్రం ఎలాంటి పురోగతి కనిపించడం లేదు. పనులు చేపట్టిన గుత్తేదారులకు బిల్లులు నిలిచిపోయాయి. పాలకుర్తి మండలం గూడూరులో తొలి దశలో పూర్తయిన నిర్మాణాలు గత ఆరేళ్లుగా పంపిణీకి నోచుకోవడం లేదు. ప్రస్తుతం చాలా గృహాలు నిర్వహణ కరవై శిథిలావస్థకు చేరుతున్నాయి. కిటికీలతోపాటు ఇతరాత్ర సామగ్రి పాడవుతున్నాయి. కొన్ని కిటికీలను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. మూడు నెలల క్రితం స్థానికులు నివాసాల్లోకి చొరబడగా, పోలీసులు మాట్లాడి, బయటకు పంపించారు. బమ్మెరలో ఏళ్లుగా పనులు కొనసాగుతుండటంతో పిచ్చిమొక్కలు భారీగా పెరిగాయి. జిల్లాలో అనేక చోట్ల ఇదే పరిస్థితి నెలకొంది. ప్రస్తుత ప్రభుత్వం స్పందించి త్వరితగతిన పూర్తి చేసి, అందజేయాలని కోరుతున్నారు. మండలంలోని సముద్రాల గ్రామ శివారులో సుమారు 40 ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయి. వాటిలో 10 చివరి దశలో ఉండగా, మిగతావి ఇంకా మొదలుకాలేదు. 2018లో అప్పటి ఎమ్మెల్యే రాజయ్య శంకుస్థాపన చేశారు. గతంలో అధికారులు గ్రామసభ నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేసినా.. ఇప్పటివరకు ఎవరికీ కేటాయించలేదు. దీంతో కొందరు రాత్రిళ్లు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. నియోజకవర్గ కేంద్రంలో పరిస్థితి మరింత దయనీయంగా తయారైంది. 2019లో 100 ఇళ్ళు కేటాయించినట్లు ప్రకటించినా, ఇప్పటివరకు ఒక్కటి కూడా పూర్తి చేయలేదు. ఇళ్ల నిర్మాణాలపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. వారి మార్గదర్శకాల ప్రకారం నడుచుకుంటాం.

# అక్కరకు రాని అభివృద్ధి పనులు




**గోదావరిఖని,తెలంగాణ దిశ:** అధికారులు, పాలకుల అనాలోచిత అభివృద్ధి పనులతో రామగుండం ప్రజలకు పాట్లు తప్పడం లేదు. అవసరమైన చోట పనులు చేపట్టకుండా.. అవసరం లేనిచోట చేపట్టడంతో ప్రజాధనం వృథా అవుతుంది. రామగుండం నగరపాలికలో గత రెండు దశాబ్దాల్లో ఇలా రూ.కోట్ల పనులు జరిగాయి. ఈ ప్రాంతాభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు కేటాయిస్తే వాటిని సక్రమంగా వినియోగించి ప్రజలకు సదుపాయాలు కల్పించాల్సిన అధికారులు స్థానిక అవసరాలను గుర్తించకుండా నిర్మాణాలు చేపడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పూర్తి చేసిన నిర్మాణాలను వినియోగంలోకి తేవడంలో వారు నిర్లక్ష్యం చూపుతున్నారు. పలు నగరపాలిక భవనాలు వినియోగానికి నోచుకోకుండానే శిథిలమౌతున్నాయి. సుమారు ఏడేళ్ల క్రితం నగరపాలక కూరగాయల మార్కెట్పైన రాష్ట్ర ప్రభుత్వ నిధులు రూ.1.1 కోట్లతో రేకుల షెడ్లు నిర్మించారు. కూరగాయల వ్యాపారులు అభ్యంతరం వ్యక్తం చేసినా పట్టించుకోలేదు. శిథిల కూరగాయల మార్కెట్ భవనానికి అవసరమైన మరమ్మతులు చేసి వ్యాపారాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలనే వినతులను ఏమాత్రం పట్టించుకోని పాలకవర్గం పై అంతస్తులో నిర్మాణాలు చేపట్టింది. ఇదేమంటే నగరంలో రోడ్లపైన అమ్మకాలు చేపట్టే చిరు వ్యాపారులను మార్కెట్ పైఅంతస్తులోకి తరలిస్తామని చెప్పిన ప్రజాప్రతినిధులు ఆ దిశగా ప్రయత్నాలు చేయలేదు. కింది అంతస్తులోనే వ్యాపారాలు లేక ఇబ్బంది పడుతుండగా పై అంతస్తులోకి వెళ్లి కొనుగోలు చేసే పరిస్థితుల్లేవు. నగరపాలిక ప్రాంతంలోనే అతి పెద్ద వారాంతపు సంత గోదావరిఖనిలో ఉంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక నిధులు రూ.4 కోట్లతో నగరంలోని వారాంతపు సంతల్లో షెడ్లు నిర్మించారు. ఇందులో నగరంలోని వారాంతపు సంతల్లో దాదాపుగా సరిపోయే రీతిలో షెడ్లు నిర్మాణం చేపట్టగా గోదావరిఖనిలో మాత్రం అయిదో వంతు గద్దెలపైన మాత్రమే షెడ్లు వేశారు.

మిగతా గద్దెలపై వ్యాపారాలు చేసుకునే వారు ఎండ, వానలకు గొడుగులను రక్షణగా పెట్టుకుంటున్నారు. గోదావరిఖనిలోని కూరగాయల మార్కెట్ భవనంపై అంతస్తులో నిర్మించిన షెడ్లను వారాంతపు సంతలో నిర్మించి ఉంటే వ్యాపారులు,ప్రజల ఇక్కట్లు తప్పడంతో పాటు నిధులు సద్వినియోగమైన ట్లుగా ఉండేది. ఇప్పుడేమో మార్కెట్ పై అంతస్తులో

నిర్మాణాలు నిరుపయోగమై నిధులు వృథా కాగా వారాంతపు సంతలో పాట్లు తప్పడం లేదు.నిరుపయోగ నిర్మాణాలను వినియోగంలోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తాం. నిధుల లభ్యత ప్రకారంగా అవసరమైన చోట అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం. జిల్లా మంత్రి, ఎమ్మెల్యే చొరవతో రామగుండం అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల చేస్తున్నారు. త్వరలోనే అభివృద్ధిలో రామగుండం ఆదర్శంగా నిలవనుంది.

# విద్యుత బిల్లు చెల్లింపునకు వినియోగదారుల పాట్లు..!



**అనంతపురం,తెలంగాణ దిశ:** విద్యుత బిల్లుల చెల్లించేందుకు వినియోగదారులు ఇబ్బం దులు పడుతున్నారు. బిల్లులు చెల్లింపునకు ఏపీఎస్పీడీసీఎల్ సంస్థ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాప్ వల్ల ఉపయోగం లేకుండా పోయింది. డిస్కం వెబ్‌సెట్ ద్వారా చెల్లింపులకు సర్వర్ కష్టాలు తలెత్తుతున్నాయి. వినియోగదారులకు కనీస అవగాహన కల్పించడంలో సంబంధిత అధికారులు విఫలమవుతున్నారు. దీనికితోడు ప్రస్తుతం జరుగుతున్న ఆనలైన మోసాలకు మరింత వినియోగదారులకు భయపడిపోతున్నారు. ఈక్రమంలోనే విద్యుత బిల్లులు చెల్లించేందుకు విద్యుత బిల్లులు చెల్లింపు కేంద్రాలకు క్యూకడుతున్నారు. కాగా ఈ ప్రభావం విద్యుత బిల్లులు వసూళ్లపై పడుతోంది. ఇందుకు ఈనెలలో ఇప్పటి వరకు వసూలైన కలెక్షన్సే నిదర్శనం. గత నెల 22(జూన)కి రూ.64.54కోట్లు వసూలైం ది. ఈనెలలో రూ. 44.93కోట్లు మాత్రమే వసూలైంది.

ఇప్పటి వరకుదాదాపు రూ.20కోట్ల మేర ఈనెల విద్యుత బిల్లుల చెల్లింపులు తగ్గిపోయాయి. ఈనెల మొదటి నుంచి ఆర్‌బీఐ మార్గదర్శకాల మేరకు ఫోనపే, గూగుల్‌పే, పేటీఎం, ఇతర యూపీఐ యాప్‌ల నుంచి విద్యుత బిల్లుల చెల్లింపులను ఏపీఎస్పీడీసీఎల్ సంస్థ నిలిపేసింది. కేవలంసంస్థ కస్టమర్ యాప్, డిస్కం వెబ్‌సైట్ నుంచి బిల్లులు చెల్లించాలని సంస్థ సూచించింది. ఈక్రమంలోనే విద్యుత బిల్లులు చెల్లింపు కేంద్రాలవద్ద కస్టమర్‌యాప్ క్యూఆర్‌కోడ్‌లను ఏర్పాటు చేశారు. అయితే వాటివలన వినియోగదారులకు ఏమాత్రం ప్రయోజనం కలగడం లేదు. వినియోగదారులు క్యూఆర్ కోడ్ స్కాన చేసినా బిల్లు చెల్లింపు ప్రక్రియ ఓపెన కావడం లేదు. అలాగే వెబ్‌సైట్ ద్వారా చెల్లింపులకు ప్రయత్నించినా ఉపయోగం లేకుండా పోయింది.

వెబ్‌సైట్ ద్వారా అన్ని వివరాలు నమోదు చేసి, సబ్మిట్ కొట్టిన తరువాత యూపీఐఅడుగుతోంది. అక్కడ ఫోనపే,గూగుల్ పే వంటి వాటి ద్వారా చెల్లించేందుకు వినియో గదారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రక్రియ మొత్తం పూర్తి అయి అమౌంట్ కూడా చెల్లిస్తున్నారు. ఆతరువాత నాలుగు నిమిషాల టైంలిమిట్ పడుతోంది. ఆతరువాతైనా బిల్లు చెల్లింపు పూర్తి అవుతుందా అంటే లేదు. సర్వర్ సమస్యతో పేమెంట్ అన సక్సెస్‌అని చూపుతోంది. పలుమార్లు ఇదేవిధంగా వినియోగదారులు ప్రయత్నించినా ప్రయోజనం లేకుండా పోతోంది. ఫోనపే, గూగుల్‌పే, ఇతరవాటి ద్వారా బిల్లులు చెల్లింపులకు అలవాటుపడిన వినియోగదారులు కొత్త విధానంతో ఇబ్బందులు పడుతున్నారు.

# కులాంతరాలు లేని సమాజానికై ముందుకు సాగుదాం

**నల్గొండ,తెలంగాణ దిశ:** మనిషిని మనిషి ఇష్టపడి కలిసి జీవిస్తామనే చేసుకున్న ఒప్పందమే పెళ్లి అని మూఢనమ్మకాల నిర్మూలన సంఘం జాతీయ అధ్యక్షులు బైరి నరేష్ అన్నారు. నల్లగొండ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ భవన్ లో కు లాంతర వివాహితుల సంక్షేమ సంఘం, సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెదవూర మండలం దళిత సామాజిక వర్గానికి చెందిన హరి ప్రసాద్, నకిరేకల్ నియోజకవర్గం బిసి సామాజిక వర్గానికి చెందిన రాజేశ్వరి ల వివాహం చేయడం జరిగింది. వీరిద్దరు పరస్పరం ఇష్టపడి కులాంతర వివాహితుల సంక్షేమ సంఘాన్ని ఆశ్రయించడంతో ఆదర్శ వివాహం చేయడం జరిగింది.ఈ కులాంతర వివాహానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బైరి నరేష్ మాట్లాడుతూ పెళ్లి అనే బంధం ఈ సమాజాన్ని ముంధుకు తీసుకుపోయే విధంగా ఉండాలని,సమాజానికి ప్రాథమిక మెట్టు కుటుంబం అన్నారు. వివాహ బంధాలను కు..లంతో ముడిపెట్టి మానవ సంబంధాలలో అంతరాలను సృష్టిస్తున్నారన్నారు. ఇలాంటి కులాంతర వివాహాల ద్వారానే కుల నిర్మూలన జరిగి సమసమానత్వం సాధ్యమైతుందని బాబాసాహెబ్ అంబేద్కర్ అన్న విషయాన్ని గుర్తు చేసారు.భారతదేశం లో కులం అన్ని రంగాలలో పట్టిపీడిస్తుందని వారన్నారు.మనువాదులు సృష్టించిన నిచ్చనమెట్ల కుల వ్యవస్థ ఈ దేశంలో పెద్ద జబ్బును సృష్టించిం దన్నారు.ఈ దేశంలో వివాహాలు ఆర్థికంతో ముడిపడి ఉన్నాయని వాటికి ముగింపు పలకాల్సిన అవసరం ఉందన్నారు. కులాంతర వివాహాలు చేసుకు న్న జంటలపై ఆధిపత్య వర్గాల వారి దాడులు పెరిగిపోతున్నాయని అలాంటి వారికి రక్షణ కల్పించడంలో పాలనా వ్యవస్థలు వైఫల్యం చెందుతు న్నాయన్నారు. ఈ సమాజంలో ఉన్న కులం, అంతరాలను, చాదస్థాలను చంపడానికి ఆదర్శ వివాహం చేసుకున్న జంట తమ ప్రయా ణాన్ని కొనసాగించాలన్నారు. ఈ దేశంలో ఎంతోమంది ఆదర్శమూర్తులు తమ పిల్లలకు కులాంతర వివాహాలు చేసిన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్, పెరియార్ రామస్వామి, నారాయణ గురు లాంటి మహనీయులు అంతరాలు లేని సమాజాన్ని ఆకాంక్షించారని ఆ వైపుగా నడుచుకోవాలని వారన్నారు.ప్రభుత్వం కూడా ఇలాంటి ఆదర్శ వివాహాలు చేయడానికి వేదికలు ఏర్పాటు చేయాలని వారి విజ్ఞప్తి చేశారు

# రహదారులు అధ్వానం..అవస్థల ప్రయాణం



**కాజీపేట,తెలంగాణ దిశ:** హనుమకొండ, వరంగల్ త్రినగరాల్లో ప్రధాన రహదారులు మూడు శాఖల పరిధిలో ఉన్నాయి. జాతీయ రహదారుల శాఖ (ఎన్‌హెచ్), రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ(ఆర్అండ్‌బీ), గ్రేటర్ వరంగల్ శాఖల మధ్య సమన్వయలోపంతో రహదారులపై పర్యవేక్షణ కరవైంది. ఏ రోడ్డు ఏశాఖ పరిధిలో ఉందో స్పష్టత కరవైందనే విమర్శలున్నాయి. స్మార్ట్ రోడ్ల అభివృద్ధి పేరుతో ఎన్‌హెచ్, ఆర్అండ్‌బీ శాఖల రోడ్లను బల్దియా స్వాధీనం చేసుకుంది. వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో కీలకమైన రహదారులు మున్సిపల్ శాఖ పరిధిలో ఉన్నాయి. ప్రధాన, అంతర్గత రోడ్లు గుంతలమయంగా మారాయి. వర్షాకాలంలో దెబ్బతిన్న రోడ్లపై ప్రయాణం నరకంగా మారిందని నగర ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వ శాఖలు స్పందించి మరమ్మతులు చేయాలని కోరుతున్నారు. వరంగల్ ప్రాంతం చింతల్ ఆర్వోబీ నుంచి ఖిలావరంగల్ పెట్రోల్ పంపు కూడలి ఖమ్మం జాతీయ రహదారి వరకు సుమారు 250–300 మీటర్ల పరిధిలో తారురోడ్డు దెబ్బతింది. భారీ వాహనాలు, ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాల చోదకులు ఇబ్బంది పడుతున్నారు వరంగల్ దేశాయిపేట సీకేఎం కళాశాల కూడలి నుంచి పోచమ్మమైదాన్ సెంటర్‌కు వచ్చే ప్రధాన రోడ్డు 150–200 మీటర్ల వరకు దెబ్బతింది. పాఠశాల బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. వరంగల్ ఆటోనగర్ సెంటర్ నుంచి ఎంజీఎం కూడలి వరకు 100 మీటర్ల వరకు బీటీ రోడ్డు పాడైంది. అన్ లిమిటెడ్ షాపింగ్ మాల్ ముందు గుంతలతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. వరంగల్ పోతననగర్ నుంచి హంటర్‌రోడ్ 12 మోరీల కూడలి వరకు మణిద్వీప గార్డెన్ నుంచి రామన్నపేట క్రాస్‌రోడ్ వరకు 150 మీటర్ల పరిధిలో బీటీ రహదారి పూర్తిగా పాడైంది. వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. వానొస్తే రహదారి నీట మునుగుతుందని స్థానికులంటున్నారు. హంటర్‌రోడ్ సీఎస్సార్ గార్డెన్ కూడలి, మిషన్ భగీరథ వాటర్ ఫౌంటేన్ ముందు తారు లేచి రోడ్డు అధ్వానంగా మారింది.

# ఖాళీల భర్తీతోనే బోధన గాడిన పడేది!



**పాల్వంచ,తెలంగాణ దిశ:** తాజాగా చేపట్టిన బదిలీలు, పదోన్నతుల ప్రక్రియతో ఉమ్మడి జిల్లాలోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీరినట్లయ్యింది. వీటివల్ల ప్రాథమిక పాఠశాలల్లో ఏర్పడిన ఖాళీలను త్వరలో డీఎస్సీ ద్వారా భర్తీ చేయనున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే వెల్లడించింది. ఇవికాకుండా అన్నిస్థాయుల్లోని పాఠశాలల్లో ఏళ్లుగా భర్తీకి నోచని పోస్టులను నింపితే బోధనా వ్యవస్థ బలోపేతం అవుతుంది. భద్రాద్రి కొత్తగూడెం,ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ పదోన్నతుల ప్రక్రియ ముగిసింది. ఉమ్మడి జిల్లాలోని ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తూ స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ), లోఫిమేల్ లిటరసీ ప్రధానోపాధ్యాయులు (ఎల్ఎఫ్ఎల్ హెచ్.ఎం.)గా పదోన్నతి పొందిన వారు కొత్త స్థానాల్లో చేరారు. దీంతో ప్రాథమిక పాఠశాలల్లో సెకండరీ గ్రేడ్ టీచర్స్ (ఎస్జీటీ) పోస్టులు ఖాళీ అయ్యాయి. వీటితో పాటు అంతకు ముందే గుర్తించిన మరికొన్ని పోస్టుల భర్తీకి ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. జులైలో మెగా డీఎస్సీ ద్వారా పలు ఖాళీలు భర్తీ చేయనున్నట్లు ప్రకటించింది. ప్రాథమిక పాఠశాలలతో పాటు ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూస్తేనే బోధన కుంటుపడకుండా ఉంటుంది. ప్రాథమిక స్థాయిలో పిల్లల అభ్యసనా సామర్థ్యాలు మరింతగా మెరుగుపరిచే ప్రయత్నం జరగాలని విద్యార్థుల తల్లిదండ్రులు అభిలషిస్తున్నారు. వచ్చే నెలలో జరగనున్న మెగా డీఎస్సీలో అంతకు ముందుకు గుర్తించినవే కాకుండా అన్ని రకాల ఖాళీలను చేర్చాలన్నది నిరుద్యోగ అభ్యర్థుల డిమాండ్. ప్రస్తుతం జిల్లాలోని పాఠశాలల్లో ఖాళీల గుర్తింపు, భర్తీ ప్రక్రియను రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చేపడుతున్నాం. మండలాల వారీగా అన్ని పాఠశాలల్లోని ఖాళీల వివరాలను ఎంఈఓల ద్వారా తెలుసుకుంటున్నాం. త్వరలో డీఎస్సీ ద్వారా కొన్ని పోస్టులు భర్తీకానున్నాయి. ఇంకా ఎక్కడైనా కొరత ఉంటే విద్యార్థులకు సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేసి సమస్యల్లేకుండా చూస్తాం.

# గంజాయి తరలింపులో కొత్తకోణం




**ఖమ్మం,తెలంగాణ దిశ:** దట్టమైన అటవీ ప్రాంతమైన ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దుల నుంచి వచ్చే గంజాయికి డిమాండ్ ఉండటంతో స్మగ్లర్లు తెగబడుతున్నారు. ఇన్నాళ్లు ఈ సరకు హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలకు చేరుతోందని ఆబ్కారీ శాఖ అంచనాలు వేసింది. భద్రాచలం వద్ద దొరికిన నిందితుల నుంచి విదేశీ కరెన్సీ పట్టుబడటంతో కొత్త సందేహాలు వ్యక్తమవుతున్నాయి. సరకు దేశ సరిహద్దులు దాటుతోందా అందుకే డిమాండ్ మరింత పెరిగిందా అని ఆబ్కారీశాఖ ఆలోచిస్తోంది. తమిళనాడుకు చెందిన ముగ్గురు నిందితులు ఇటీవల పట్టుబడగా.. వీరు కారు డిక్కీలో రెండు క్వింటాళ్లకు పైబడి గంజాయిని చెన్నైకి తరలిస్తున్నట్లు గుర్తించారు. వీరి వద్ద వెయ్యి బంగ్లాదేశ్, 4,500 శ్రీలంక కరెన్సీ నోట్లు పట్టుబడ్డాయి. అటవీ ప్రాంతాలకు వచ్చిన వారి వద్ద విదేశీ కరెన్సీ ఎందుకు ఉందనే కోణాన్ని తనిఖీ బృందాలు పరిశీలించా ల్సిన అవసరం ఉంది. విచారణలో నిందితులు చెప్పిన సమాచారం మేరకు విదేశీ కరెన్సీ, పెద్ద మొత్తంలో గంజాయితో పట్టుబడిన నింది తులు సరకు ఉన్న వాహనాన్ని చింతూరులో తీసుకున్నారు. దీన్ని విజయవాడ సరిహద్దుల్లో వేచి ఉన్న మరో డ్రైవర్ల బృందానికి అందించాలి. ఇందుకోసం రూ. 50 వేలకు బేరమాడారు. భద్రాచలం చెక్‌పోస్టు వద్ద పట్టుబడ్డారు. వీరు చెప్పింది కట్టుకథ అనే సందేహాలూ లేకపోలేదు. చింతూరులో ఉన్న బండిని విజయవాడ వరకు చేర్చేందుకు విదేశీ కరెన్సీతో చెన్నై నుంచి రావాల్సిన అవసరం ఏమిటనే ప్రశ్నలకు సమాధానం లేదు. ఓ అంతర్జాతీయ స్మగ్లింగ్ ముఠాకు సంబంధించిన వ్యవహారంగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆబ్కారీశాఖలో ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఎక్కువగా గంజాయి రవాణాపై కన్నేసి ఉంచింది. నిందితులను వెంటాడటంలో ఈ విభాగానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. మూడేళ్లలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 392 గంజాయి కేసులు నమోదు కాగా ఇందులో 146 ఖాతాలోనివే. ఎన్‌ఫోర్స్‌మెంట్ పరిధిలో 2021లో పది, 2022లో 24, 2023లో 80 కేసులను ఛేధించారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 30 కేసులు నమోదయ్యాయి.

# ఇస్తలేరు బియ్యం..? లేదు ఏమాత్రం భయం!



**హుజూర్‌నగర్,తెలంగాణ దిశ:** కస్టమ్ మిల్లింగ్ బియ్యం సేకరణ విషయంలో అధికారుల హడావుడే తప్పా, అనుకున్న స్థాయిలో బియ్యం సేకరించలేకపోతున్నారు. ఓ వైపు పౌరసరఫరాలశాఖ అధికారులు దాడులు, కేసులు నమోదు చేస్తున్నప్పటికీ మిల్లర్లు మాత్రం లెక్క చేయటం లేదు. ధాన్యం కేటాయించే సమయంలో అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవటం వల్ల మిల్లర్లు ప్రభుత్వం కస్టమ్ మిల్లింగ్ (సీఎంఆర్)కు ఇచ్చిన ధాన్యాన్ని పక్కదారి పట్టిస్తున్న పరిస్థితి ఉంది. ఒక్క సూర్యాపేట జిల్లాలోనే 16 మంది మిల్లర్లను సీఎంఆర్ ధాన్యం కేటాయింపుల జాబితా నుంచి తొలగించటం, 9 మందిపై కేసులు నమోదు చేయటం, ఒకరిని జైలుకు పంపటం లాంటి చర్యలు తీసుకున్నా.. మిల్లర్ల నుంచి పెద్ద స్పందన లేదనేది ఈ రెండు సీజన్ల బియ్యం సేకరణల గణాంకాలు చెబుతున్నాయి. 2023–24 వానాకాలం, యాసంగి సీఎంఆర్ ధాన్యం కేటాయింపులు బకాయిదారుల బినామీలకు పెద్ద మొత్తంలో అప్పగించటం రైస్‌మిల్లు వర్గాల్లో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. వానాకాలం సీజన్‌లో బియ్యం సేకరణలు ఉమ్మడి జిల్లాలో.. ఒక్క నల్గొండ మినహా మిగిలిన రెండు జిల్లాల్లో తక్కువ స్థాయిలోనే బియ్యం సేకరణలు జరిగాయి. నల్గొండ జిల్లాలో సీఎంఆర్ బియ్యం సేకరణ లక్ష్యంలో 51శాతం పూర్తి చేయగా, సూర్యాపేట జిల్లాలో 37 శాతం మాత్రమే జరిగాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 48 శాతం పూర్తి అయ్యాయి. ఇక రబీ సీజన్‌కు సంబంధించి నల్గొండ జిల్లా నుంచి 32 శాతం, సూర్యాపేట జిల్లాలో 3 శాతం, యాదాద్రి భువనగిరి జిల్లాలో 12 శాతం మాత్రమే బియ్యం సేకరణలు జరిగాయి. ఎక్కువ శాతం బకాయి ఉన్న మిల్లర్ల వద్ద తీసుకున్న సీఎంఆర్ ధాన్యం లేదని అందువల్లనే వారు బియ్యం పెట్టటం లేదని బహిరంగ రహస్యం. కొందరు మిల్లర్లు కేసులు పెట్టిం చుకునేందుకు సిద్ధ పడుతున్నారే కానీ బకాయి బియ్యం ఇచ్చేందుకు ముందుకు రావడం లేదని మిల్లర్ల వర్గాల్లో బహిరంగంగానే చర్చ జరుగుతుంది. సీఎంఆర్ బియ్యం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అధికంగా బకాయిలు ఉన్నాయి. ఉండగానే యాసంగి ధాన్యం కేటాయింపులు జరిగాయి. దానికి సంబంధించి బియ్యం సేకరణలు కూడా జరుగుతున్నాయి. కేవలం ఎలాంటి దందాలు చేయని మిల్లర్లు సక్రమంగా సీఎంఆర్ బియ్యం ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారు. దందాలకు అలవాటు పడిన మిల్లర్లు ఏదోరకంగా కేటాయిం పులు చేసుకుని తమ దందాను యథేచ్ఛగా చేసుకుంటున్న పరిస్థితి ఉంది.

# 'భోజన' బిల్లుల కోసం ఆందోళన




**వేంసూరు,తెలంగాణ దిశ:** ప్రభుత్వ పాఠశాలల్లో వంట చేసే మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక ఎంఈవో కార్యాలయానికి తాళం వేసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండు ఆదినారాయణ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు సమయానికి మధ్యాహ్న భోజనం వండి పెండుతున్న కార్మికులు న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అనంతరం ఎంఈవోకు వినతిపత్రం అందజేశారు.

## అసిడిటీ, గ్యాస్, పొట్టకు సంబంధించిన ప్రతి సమస్యకు పరిష్కారం..


# చిటికెడు ఇంగువ..!

ఈ రోజుల్లో జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్ల కారణంగా చాలా సార్లు ప్రజలు ఆహారం తిన్న తర్వాత ఎసిడిటీ, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. దీని వెనుక చాలా కారణాలు ఉండవచ్చని మీకు తెలిసిందే. అయితే క్రమరహిత జీవనశైలి, అతిగా తినడం, మసాలా లేదా వేయించిన ఆహారం, సమయానికి ఆహారం తీసుకోకపోవడం, అధికంగా కెఫిన్ వాడకం వల్ల ఇలాంటి సమస్యలు వస్తాయి. ఇలాంటి పరిస్థితిలో అసిడిటీ, గ్యాస్ వంటి అన్ని కడుపు సంబంధిత సమస్యల నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడంలో మీకు సహాయపడే ఒక ఇంటి నివారణ గురించి ఈ రోజు మేము మీకు చెప్పబోతున్నాం. ఈ పరిస్థితిలో మీరు కూడా కడుపు సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతుంటే మీరు దీన్ని ప్రతిరోజూ మీ ఆహారంలో కలుపుకొని తినవచ్చు. మీరు అజీర్ణం, గ్యాస్, అపానవాయువు వంటి సమస్యలను నివారించాలనుకుంటే వంట చేసేటప్పుడు చిటికెడు ఇంగువ జోడించండి. నిజానికి ఇది ఆహారానికి సువాసన, రుచిని జోడించడమే కాకుండా అనేక కడుపు సంబంధిత సమస్యల నుండి ఉపశమనం ఇస్తుంది. నిజానికి ఇంగువ జీర్ణాశయ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఇందులో ఉండే యాంటీ-గ్యాస్ ఏజెంట్ అపానవాయువు నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. తరచుగా గ్యాస్‌తో బాధపడేవారు తప్పనిసరిగా తమ ఆహారంలో ఇంగువను ఉపయోగించాలి. ఈ ప్రయోజనాలే కాకుండా కడుపులోని నులిపురుగులను తొలగించడంలో ఇంగువ కూడా పనిచేస్తుంది. ఇంగువలో ఉండే క్రిమిసంహారక లక్షణాలు అనేక



విధాలుగా ప్రభావవంతంగా ఉంటాయి. ఇంగువ సహజమైన కార్మినేటివ్‌గా కూడా పనిచేస్తుంది. అందువల్ల కడుపులో వాపు నుండి అపానవాయువు, జీర్ణక్రియ వరకు అనేక సమస్యలలో ఇది చాలా ప్రభావవంతంగా పరిగణించబడుతుంది. మీరు రోజువారీ ఆహారంలో ఇంగువను ఉపయోగిస్తే.. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది కాకుండా ఇంగువ పీరియడ్స్ నొప్పి నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. ఇంగువలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు తలనొప్పి, వాపు వంటి సమస్యల నుండి ఉపశమనాన్ని అందించడంలో సహాయపడతాయి.

# యాపిల్ జ్యూస్.. ఇలా చేసుకుని తాగితే బరువు తగ్గుతారు..




ధికబరువు.. ఇది చాలా మందికి అనేక రకాల సమస్యల్ని తెచ్చిపెడుతుంది. ఆహారపు అలవాట్లు, శారీరకశ్రమ లేకపోవడం, పనిభారం, ఒత్తిడి మొదలైనవి కూడా బరువు పెరగడానికి కారణాలు. బరువు తగ్గాలని చాలా ప్రయత్నాలు చేస్తుంటాం. డైట్, వ్యాయామాలు ఎన్నిచేసినా.. బరువు తగ్గడం లేదని ఫీలవుతుంటాం. కేవలం ఇవే కాకుండా.. కొన్ని చిట్కాలు కూడా ప్రభావవంతంగా పనిచేస్తాయి. వాటిలో ఒకటి యాపిల్ జ్యూస్. బరువును తగ్గించే యాపిల్ జ్యూస్ ను ఉదయం, సాయంత్రం క్రమం తప్పకుండా తాగితే.. వారంరోజుల్లోనే తేడా కనిపిస్తుంది. మరి బరువును తగ్గించే ఈ జ్యూస్ ను ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం. గ్రీన్ టీ - 1ప్యాకెట్- యాపిల్ -తరిగినది 1 కప్పు-అల్లం - పావుకప్పు-ఆపిల్ సైడర్ వెనిగర్ - 2 టేబుల్ స్పూన్లు-నిమ్మరసం - 3 టేబుల్ స్పూన్లు- ముందుగా గ్రీన్ టీ బ్యాగ్ తీసుకుని 200 మిల్లీలీటర్ల వేడినేటిలో వేసి బాగా

నానబెట్టాలి. తర్వాత మిక్సింగ్ జార్ తీసుకుని అందులో 1 కప్పు మీడియం సైజ్ యా పిల్ కట్ చేసి వేయాలి. దానితోపాటు తురిమిన అల్లం, యాపిల్ సైడర్ వెనిగర్, నిమ్మరసం వేసుకోవాలి. తర్వాత చల్లారిన గ్రీన్ టీ వాటర్ సహా.. అన్ని పదార్థాలను వేయాలి. వీటన్నింటినీ

మిక్సీలో పేస్ట్ లాగా వేసి గ్రైండ్ చేసుకోవాలి. ఇలా తయారు చేసిన బరువును తగ్గించే జ్యూస్ ను ఫిల్టర్ చేయకుండా ఉదయం, సాయంత్రం తాగాలి. దీనితోపాటు సరైన డైట్ పాటించాలి. కొవ్వు, చక్కెర ఎక్కువగా ఉండే ఆహారాన్ని తినడం మంచిది కాదు. ప్రాసెస్ చేసిన ఆహారాలను తినరాదు. నాన్ వెజ్ ఇష్టపడేవారైతే.. చేపలు, రొయ్యలను తినడం మంచిది. మటన్ కు వీలైనంత దూరంగా ఉండాలి.

## క్యాబేజీ వారానికి ఒక్కసారి తీసుకుంటే చాలు

# ఈ సమస్యలకు చెక్ పెట్టినట్లే




మన రోజువారి ఆహారంలో కచ్చితంగా ఆకుకూరలు మరియు కూరగాయలు ఉండాలి అని ఆరోగ్య నిపుణులు ఎప్పుడు చెబుతూ ఉంటారు. విటితో మన శరీరం ఎంతో ఆరోగ్యంగా ఉంటుంది. అయితే అన్ని కూరగాయలతో పాటుగా క్యాబేజీ కూడా కచ్చితంగా తినమని చెబుతూ ఉన్నారు. కానీ చాలామంది దీనిని తినటానికి అస్సలు ఇష్టపడరు. అయితే క్యాబేజీలో ఉండే పోషకాలు మరియు ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలిస్తే ఇకనుంచి తినకుండా అసలు ఉండలేరు. క్యాబేజీ రోగనిరోధక శక్తి ని పెంచే గుణం ఉంది అని నిపుణులు అంటున్నారు. అయితే షుగర్, థైరాయిడ్ సమస్యలపై క్యాబేజీ ఎంతో సమర్థవంతంగా ఎదుర్కొంటుంది అని అంటున్నారు. ఈ క్యాబేజీ తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలు ఏమిటి అనేది ఇప్పుడు మనం తెలుసుకుందాం.. క్యాబేజీలో నీరు అనేది ఎక్కువ శాతం ఉంటుంది. దీనిలో కేలరీలు కూడా చాలా తక్కువ ఉంటాయి. ఇది మనకు రోజంతటికి కావలసిన హైడ్రేట్ ను ఇస్తుంది. అయితే బరువు తగ్గాలి అని ప్రయత్నించే వారికి కూడా ఇది చాలా మంచిది. దీని పచ్చిగా సలాడ్,సూప్ లాంటివి కూడా చేసుకొని తీసుకోవచ్చు. దీనిలో ముఖ్యంగా యాంటీ ఆక్సిడెంట్లు మరియు విటమిన్లు, మినరల్స్ అధికంగా ఉన్నాయి. అంతేకా క క్యాబేజీలో ఫైబర్, విటమిన్ కే,సి కూడా ఉన్నాయి. ఇది జీ ర్ణ ఆరోగ్యానికి కూడా ఎంతో మంచిది. ఇది ఎంతో ప్రాణాంతకమైన గుండె కాన్సర్ సమస్యల నుండి కూడా ఇది ఎంతగానో రక్షిస్తుంది ఈ క్యాబేజీలో యాంటీ హైపర్ గ్లైసోమిక్ గుణం అనేది ఉంటుంది. ఇది మధుమేహ బాధితులకు ఎంతో మేలు చేస్తుంది. ఇది డయాబెటిస్ నెఫ్రోపతి నుండి కూడా ఎంతగానో రక్షిస్తుంది. ఇది రక్తంలో ఉండే చక్కెర స్థాయిలను కూడా నిర్వహించి రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది.అలాగే షుగర్ ఉన్నటువంటి వారు కచ్చితంగా వారి డైట్ లో క్యాబేజీని చేర్చుకుంటే చాలా మంచిది అని నిపుణులు అంటున్నారు.క్యాబేజీలో గ్లూకో సైనోలేట్స్ మరియు సల్ఫర్ ఉంటుంది. అంతేకాక క్యాబేజీలో యాంటీ ఇన్ఫ్ల మెంటరీ, యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉన్నాయి. ఇది క్యాన్సర్ ను తగ్గిస్తుంది. అయితే క్యాన్సర్ కణాలు కూడా అభివృద్ధి చెందకుండా కూడా రక్షిస్తుంది. క్యాబేజీ అన్ని సీజన్లో కూడా మార్కెట్లలో అందుబాటులో ఉంటుంది జీర్ణక్రియ : దీనిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. క్యాబేజీ చెడు కొలెస్ట్రాలను తగ్గించి, అలాగే మంచి కొలెస్ట్రాలను పెంచగలదు. ఇది కడుపు అల్సర్ రాకుండా కూడా చేస్తుంది. ఈ క్యాబేజీని డైట్ లో చేర్చుకోవటం వలన మన శరీర పనితిరు కూడా ఎంతో మెరుగుపడుతుంది.అయితే ఫైబర్ ఉండే ఆహారాలు తీసుకోవడం వల్ల మలబద్ధక సమస్యలు ఉండి కూడా దూరంగా ఉండవచ్చు. శరీరంలో మంట,వాపు సమస్యలకు కూడా క్యాబేజీ చెక్ పెట్టుతుంది. దీంతో క్యాన్సర్, గుండె సమస్యలు డయాబెటిస్ అల్జీమర్స్ తో బాధపడే వారికి కూడా ఎంతో ఆరోగ్యాన్ని ఇస్తుంది.

# డైలీ రెండే రెండు చెంచాల నెయ్యి తింటే ఏమవుతుందో తెలుసా..?

నెయ్యి.. అనేది అనేక పోషక విలువలు కలిగిన పదార్థం. అందుకే.. నెయ్యి తినాలని సూచిస్తుంటారు.. అయితే.. నెయ్యిలో కొవ్వు ఎక్కువగా ఉంటుందని, దీన్ని ఆహారంగా తీసుకోవడంవల్ల బరువు పెరుగుతామని.. నెయ్యి ఎక్కువగా తీసుకుంటే దుష్ప్రభావాలు కలుగుతా యని భావిస్తుంటారు. అందుకే.. చాలా మంది నెయ్యిని నిర్లక్ష్యం చేస్తుంటారు. అయితే.. అలాంటివన్నీ అపోహలు మాత్రమేనని చెబుతు న్నారు ఆయుర్వేద నిపుణులు.. నెయ్యిని తీసుకోవడం

ఆరోగ్యానికి చాలామంచిదని చెబుతున్నారు. అయితే, ప్రతిరోజూ రెండు చెంచాల ఆవు నెయ్యి తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి.. భోజనం చేసేటప్పుడు నెయ్యిలో రెండు చెంచాల నెయ్యి కలుపుకుంటే ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. ఇంకా శరీరానికి శక్తి అందిస్తుంది.. గ్యాస్ట్రిక్ సంబంధిత సమస్యలను నివారిస్తుంది. నెయ్యిలో ఉండే బ్యూట్రిక్ యాసిడ్ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. కాల్షియం దంత, ఎముక సంబంధిత సమస్యలను తగ్గిస్తుంది. ఇది మలంలోని మలినాలను తొలగిస్తుందని నిపుణులు చెబుతున్నారు



## 18 ఏళ్లలోపు పిల్లలు ఎలా ఇన్వెస్ట్ చేయాలి..

# చిన్న పొదుపు పెద్ద ప్రభావం..!

పిల్లలు చిన్న వయసులోనే పొదుపు చేయడం అలవాటు చేసుకుంటే జీవితంలో తొందరగా స్థిరపడుతారు. అంతేకాకుండా ఆర్థిక విషయాలపై పట్టు సాధిస్తారు. ఎవరి జీవితంలోనైనా ఇన్వెస్ట్‌మెంట్ అనేది ఎప్పుడో ఒక సమయంలో ప్రారంభం కావాల్సిందే. ఈ ప్రయాణం ఎంత త్వరగా ప్రారంభమైతే దీర్ఘకాలంలో అంత ఎక్కువ ప్రయోజనాలను పొందుతారు. తల్లిదండ్రులు తన బిడ్డ లేదా 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల కోసం ఇన్వెస్ట్ చేయాడానికి అనేక ఆప్షన్స్ ఉన్నాయి. ఇవి పిల్లలకు సురక్షితమైనవి దాని నుంచి వచ్చే రాబడి అధికంగా ఉంటుంది. వాటి గురించి తెలుసుకుందాం. జీవిత బీమా మంచి పెట్టుబడిగా చెబుతారు. చిన్న వయస్సులోనే ఇన్సూరెన్స్ తీసుకుంటే అధిక రాబడిని పొందవచ్చు. ఇది కాకుండా ప్రీమియం కూడా తగ్గుతుంది. అదే సమయంలో రాబడులు పెరుగుతాయి. అంతేకాకుండా జీవిత బీమా ద్వారా పిల్లల జీవితాన్ని కవర్ చేయవచ్చు. పిల్లలు బ్యాంకులో చేయవచ్చు.సురక్షితమైన పెట్టుబడిగా చెబుతారు. పిల్లలు కోరుకుంటే దీర్ఘకాలికచేయవచ్చు. దానిపై మంచి వడ్డీని పొందవచ్చు. అంతేకాకుండా




వారి కోరిక మేరకు సమయాన్ని ఎంచుకునే వెసులుబాటు కూడా ఉంటుంది. పిల్లలు తమ డబ్బును ఆదా చేసుకోవడానికి పిగ్గీ బ్యాంకులను ఉపయోగిస్తారు. పిల్లలకు ఏ డబ్బు వచ్చినా తమ పిగ్గీ బ్యాంకులో పొదుపు చేస్తారు. పిల్లలు ఆ డబ్బును పిగ్గీ బ్యాంకులో సేవ్ చేయకుండా ప్రతి నెలాఖాతాలో సేవ్ చేయవచ్చు. డబ్బు ఇన్వెస్ట్ చేయడం వల్ల ప్రజలు దానిపై వడ్డీని అధికంగా పొందుతారు.

## ఆదాయ పన్నును లెక్కించడం ఎలా..?

# ఈ టెక్నిక్స్‌తో చాలా ఈజీగా నేర్చుకోవచ్చు..




ఆదాయ పన్నును లెక్కించడం చాలా మందికి పెద్ద సమస్య. అందుకే నిపుణుల సహాయం తీసుకుంటారు. ఆదాయం ఎక్కువగా ఉన్నవారు, వివిద మార్గాల ద్వారా ఆదాయం ఉన్నవారు సర్టిఫైడ్ నిపుణుల సహకారం తీసుకోవడం మంచిదే. కానీ, వేతన జీవులు, పెద్దగా ఇతర ఆదాయ మార్గాలు లేనివారు సొంతంగానే ఆదాయ పన్నును లెక్కించుకుని, ఐటీఆర్ ను ఫైల్ చేయవచ్చు. ఉద్యోగ, వ్యాపారాల ద్వారా వచ్చే ఆదాయంపై ఆదాయ పన్ను (%×అషీఎవ ఝఇ%) ను ప్రభుత్వం విధిస్తుంది. వేతన జీవులకు, వారి సంపాదనపై ఆదాయపు పన్నును ఎలా లెక్కించాలో అర్థం చేసుకోవడం చాలా అవసరం. ఇందులో పన్ను రేట్లను తెలుసుకోవడమే కాకుండా, మీకు అర్హత ఉన్న వివిధ మినహాయింపుల గురించి కూడా తెలుసుకోవడం మంచిది. ఇన్ కం టాక్స్ ను లెక్కించడంలో సహాయపడే టూల్స్ ఇంటర్నెట్ లో చాలా ఉన్నాయి. 1. మీ స్థూల ఆదాయాన్ని గుర్తించండి:మినహాయిం పులను పరిగణనలోకి తీసుకోవడానికి ముందు మొత్తం వార్షిక ఆదాయాన్ని గుర్తించాలి. ఉదాహరణకు, మీ జీతం నెలకు రూ. 83,333 అయితే, మీ వార్షిక స్థూల ఆదాయం రూ. 83,333 %ఇ% 12~ రూ. 10,00,000 అవుతుంది. 2. మినహాయింపులు, అలవెన్సులు: ఇంటి అద్దె అలవెన్స్ (హెచ్‌ఆర్‌ఏ) వంటి కొన్ని అలవెన్సులను మినహాయించవచ్చు. మీ హెచ్‌ఆర్‌ఏ మినహాయింపు ఏడాదికి రూ. 1,20,000 అనుకుందాం. అప్పుడు, మీ పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం రూ. 10,00,000 - రూ. 1,20,000~ రూ. 8,80,000 అవుతుంది. 3. సెక్షన్ 80సీ కింద మినహాయింపులు: మీరు వివిధ సెక్షన్ల కింద మినహాయింపులను క్లెయిమ్ చేసుకోవచ్చు. ఒకవేళ మీరు పిపిఎఫ్ లో రూ .1,50,000 పెట్టుబడి పెడితే, మీ పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం రూ. 8,80,000 - రూ. 1,50,000~ రూ. 7,30,000 లకు తగ్గుతుంది. 4. స్లాబ్ ల వారీగా: పన్ను రేట్లు స్లాబ్ ల వారీగా ఉంటాయి. ఒకవేళ, మీ ఆదాయం 10% పన్ను రేటు పరిధిలోకి వస్తే.. మీరు మీ ఆదాయమైన రూ. 7,30,000 లలో 10శాతమైన రూ. 73,000 లను పన్నుగా చెల్లించాల్సి ఉంటుంది. 5. సెస్ మరియు సర్ చార్జ్: వర్తించే వారికి, హెల్త్ సెస్, ఎడ్యుకేషన్ సెస్ సాధారణంగా 4% ఉంటుంది. అంటే, మీరు చెల్లించే పన్నుపై 4% సెస్ మొత్తం కలుస్తుంది. అంటే, మీరు చెల్లించే మొత్తం రూ. 73 వేలు అయితే, దానిపై 4% సెస్ రూ. 2,920 కలిపితే, మొత్తం పన్ను రూ. 75,920 అవుతుంది. 6. టిడిఎస్ (): మీ యజమాని ఇప్పటికే కొంత పన్నును మినహాయించినట్లయితే, ఆ మొత్తాన్ని పన్ను నుంచి తగ్గించవచ్చు. అంటే, ఒకవేళ మీ ఎంప్లాయర్ రూ. 15 వేలు మినహాయిస్తే, మీరు చెల్లించాల్సిన మొత్తం రూ. 75,920 - రూ. 15,000 రూ. 60,920 లకు చేరుతుంది.

## ప్రతిరోజు రాగి జావా

# తాగితే ఇన్ని ప్రయోజనాలా..?

కొద్దీ సంవత్సరాలుగా అనేకమంది సాంప్రదాయ కాఫీకి బదులుగా ఆరోగ్య ప్రయోజనాల ప్రత్యామ్నాయంగా రాగి జావా బాగా ప్రజాదరణ పొందింది. ఈ రాగి జావా గొప్ప రుచిని, రాగి యొక్క శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో మిళితం చేస్తుంది. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించే శక్తివంతమైన డ్రింక్ గా మారుతుంది. రాగి జావా మన ఆరోగ్యాన్ని ఎలా మెరుగుపరుస్తుందో ఓ సారి చూద్దాం. రాగి జావాలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్ ను ఎదుర్కోవడంలో సహాయపడతాయి. ఫ్రీ రాడికల్స్ అనేవి అస్థిర అణువులు. ఇవి కణాలకు నష్టం కలిగిస్తాయి. అంతేకాకుండా క్యాన్సర్, గుండె జబ్బులు, వృద్ధాప్యంతో సహా వివిధ రకాల ఆరోగ్య సమస్యలకు దోహదం చేస్తాయి. రాగి జావాను క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా, మీరు మీ కణాలను దెబ్బతినకుండా రక్షించుకోవచ్చు. దాంతో మనం దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే ప్రమాదాన్ని తగ్గించవచ్చు. వాపు అనేది గాయం కలిగినప్పుడు శరీరం యొక్క సహజ ప్రతిస్పందన. కానీ., దీర్ఘకాలిక వాపు ఆర్థరైటిస్, డయాబెటిస్, గుండె జబ్బులు వంటి అనేక ఆరోగ్య సమస్యలకు ఇది దారితీస్తుంది. రాగి జావాలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి శరీరంలో మంటను తగ్గించడానికి, మొత్తం ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి ఎంతగానో సహాయపడతాయి. రాగి జావాను క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా.. మీరు తాపజనక పరిస్థితులను అభివృద్ధి చేసే ప్రమాదాన్ని తగ్గించవచ్చు. రాగి జావాలోని కెఫిన్ కంటెంట్ జ్ఞాపకశక్తి, దృష్టి, మానసిక స్థితితో సహా అభిజ్ఞా పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. కెఫిన్ఒక ఉద్దీపనకారిగా పనిచేస్తుంది. ఇది అప్రమత్తత, ఏకాగ్రతను పెంచుతుంది. రోజంతా దృష్టి కేంద్రీకరించడం, ఉ




త్పాదకతను సులభతరం చేస్తుంది. అదనంగా, రాగి జావాలోని యాంటీఆక్సిడెంట్లు మెదడును వయస్సు సంబంధిత క్షీణత నుండి రక్షించడంలో కూడా పాత్ర పోషిస్తాయి.

ఇది అల్జీమర్స్ వంటి న్యూరోడెజెనరేటివ్ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. రాగి ఒక ముఖ్యమైన ఆరోగ్యకరమైన ఖనిజం. ఇది రోగనిరోధక పనితీరులో కీలక పాత్ర పోషిస్తుంది. రాగి జావా తాగడం ద్వారా.. మీరు మీ శరీర రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇవ్వడానికి, అంటువ్యాధులు, అనారోగ్యాల నుండి మీ రక్షణను బలోపేతం చేయడానికి ఎంతగానో సహాయపడవచ్చు. రాగి యాంటీమైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉందని తేలింది. ఇది హానికరమైన బ్యాక్టీరియా, వైరస్లతో పోరాడడంలో శక్తివంతమైన మిత్రదేశంగా మారింది. మీ దినచర్యలో రాగి జావాను చేర్చడం ద్వారా, మీరు మీ రోగనిరోధక వ్యవస్థకు చాలా అవసరమైన ప్రోత్సాహాన్ని ఇవ్వవచ్చు.

# మధుమేహం రోగులకు సంజీవిని పనస పండు..

పనస పండు శరీరంలోని గ్లూకోస్, ఇన్సులిన్, గ్లసెమిక్ స్థాయులను నియంత్రిస్తుంది. ఫలితంగా రక్తంలోని చక్కెర నిల్వలు నియంత్రణలో ఉంటుంది. పచ్చిజాక్‌ఫ్రూట్‌లో గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. ఇది డయాబెటిక్ రోగులలో రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది.జాక్‌ఫ్రూట్‌లో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు %ూా-జ%, రిబోఫ్లావిన్, మెగ్నీషియం, పొటాషియం, రాగి మరియు మాంగనీస్ పుష్కలంగా ఉన్నాయి. జాక్‌ఫ్రూట్ తీసుకునేటప్పుడు,

అతిగా తినడం వల్ల హాని కలుగుతుంది. కాబట్టి పరిమిత పరిమాణంలో తీసుకోవాలి. మీ రోజువారీ ఫైబర్ అవసరాన్ని తీర్చడానికి అర కప్పు లేదా 75 గ్రాముల జాక్‌ఫ్రూట్ తినవచ్చు. మధుమేహ వ్యాధిగ్రస్తులకు పండిన జాక్‌ఫ్రూట్ కంటే పచ్చి జాక్‌ఫ్రూట్ అంటే గింజలు ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటాయి. ఇది తక్కువ చక్కెర కంటెంట్, చాలా తక్కువ కేలరీల కంటెంట్ కలిగి ఉంటుంది. పచ్చి పనస కాయలో యాసిడ్ స్థాయిలు చాలా తక్కువగా ఉంటాయి. కాబట్టి మీరు రోజూ తీసుకునే కార్బోహైడ్రేట్స్ స్థానంలో పనస పండ్లను తీసుకోవచ్చు.



Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215